ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

Telephone : 4343

122407
29.8.67

చందా రేట్లు

	పోస్టు లేకుండా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

చందాలు మనీఆర్డరు మేనేజరు
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

కేశం బరీదు

లండన్, ఆగస్టు 28— 1821 లో ఫ్రెంచి నాయకుడు నెపోలియన్ తలనుంచిటక బ్రిటిష్ సేనాని సంపాదించినట్టు భావించబడుతున్న వెంట్రుకను వేలంవేయగా, దాన్ని పధ్నాలుగు పౌన్లు పెట్టి ఎవరో కొన్నారు. అంటే 294 రూపాయలన్న మాట. ఈ వెంట్రుకను ఆనాటి బ్రిటిష్ సేనాని వారసుడు కర్నల్ పి సి. రూక్ వేలం పాటకు పెట్టాడు.

సంపుటి 8 :: సంచిక 59 | విజయవాడ, ఆగస్టు 29, 1967 మంగళవారం | 6 పేజీలు :: 12 పైసలు

"మా మంత్రివర్గం పతనంకావడం కల్ల" — బీహార్ ముఖ్యమంత్రి

కాంగ్రెసులోని హేమాహేమీలే కొందరు తమలో కలవనున్నారట

మాజీ ఆరోగ్యమంత్రిని ఖండిస్తూ ఎస్. ఎం. జోషి ప్రకటన

పాట్నా ఆగస్టు 28—

బీహార్ అధికార పక్షమైన సంయుక్త విధాయక్‌దళ్ నుంచి గణనీయమైన సంఖ్యలో సభ్యులు విడిపోతారని తాను గాని, మంత్రివర్గంలోని తన సహచరులుగాని ఎంత మాత్రం భయపడడం లేదని ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా నిన్న ఇక్కడ అన్నారు.

కాంగ్రెసుతో చెలిమి కలిసి మిశ్రమ మంత్రివర్గం స్థాపించాలనే దృష్టితో మంత్రివర్గం నుంచి ఆరోగ్య శాఖామంత్రి శ్రీ బిందేశ్వరీప్రసాద్ మండల్ నిష్క్రమించిన సందర్భంలో శ్రీ సిన్హా ఎత్తికలవారితో మాట్లాడుతూ పై విషయాన్ని తెలియచేశారు.

శ్రీ మండల్ కొత్తగా స్థాపించిన "శోషితదళ్" కి 40 మంది శాసనసభ్యులు చేరడం ఖాయమైనాడు ప్రస్తుతం ఉన్న సంయుక్త విధాయక్ దళ్ ఎలుగుత్వం పడిపోతుందని ఆయన అన్నారు.

సంయుక్త విధాయక్ దళ్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి శ్రీ మండల్ చేస్తున్న ప్రయత్నం సుదూరప్రాంతంలో మోగే ఢంకానాదం లాంటిదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు అని అయన అన్నారు.

శ్రీ మండల్‌ను ఆరోగ్య మంత్రి పదవి నుంచి తప్పించి చేయవలసిందిగా తాను నిన్న ఉదయం గవర్నర్‌కు సలహా ఇచ్చినట్టు శ్రీ సిన్హా అన్నారు.

నిన్న ఉదయం తాను రాంచీలో గవర్నర్‌తో మాట్లాడానని. మధ్యాహ్నానికి గవర్నర్ విమానంలో పాట్నా వెళ్ళి తిరిగి రాంచీ వచ్చేలోపుగా శ్రీ మండల్ రాజీనామాను అంగీకరించారని చెప్పారు.

రాష్ట్ర శాసన సభలో సభ్యత్వంలేకుండా మంత్రి పదవి నిర్వహించడానికిగల ఆరు మాసాల గడువు పూర్తి అయిన తరువాత కూడ ఆయన తిరిగి మంత్రి ఎలా అవుదామనుకుంటున్నారో ఆశ్చర్యంగా ఉందని శ్రీ సిన్హా అన్నారు.

ఆయన తిరిగి మంత్రి అయితే ప్రజాస్వామ్యం అంతమైపోవడానికి ఆయన అన్నారు.

శ్రీ మండల్ తమను సమర్థిస్తున్నట్టు చెప్పుకునే జాతికాని శాసనసభ్యులు సంయుక్త విధాయక దళ్‌లోని తమ తమ పార్టీలకు అంటి పెట్టుకున్న వారేనని ఆయన అన్నారు.

తన మంత్రి వర్గం అయిదు సంవత్సరాలు పూర్తిగా పరిపాలించుతుందని శ్రీ సిన్హా నిశ్చాసం వ్యక్తపరిచారు.

పెద్దపెద కాంగ్రెసు నాయకులు సంయుక్త విధాయకదళ్‌లో చేరడం మీద త్వరలోనే చూస్తారని ఆయన అన్నారు. ఈ విషయంలో తాను ఎంత మాత్రం హాస్యధోరణిని అవలంబించడంలేదని ఆయన అన్నారు.

(మిగతా 4 వ పేజీలో)



పెద్ద బిలం

బీహార్‌లోని యునైటెడ్ ఫ్రంట్ నుంచి తప్పుకున్న శ్రీ బి. పి. మండల్ నాయకత్వాన కొత్త పార్టీ ఏర్పడింది.

మధ్యప్రదేశ్‌లోని బందిపోటు దొంగలకు పాకిస్తాన్ ఆయుధాలు

-రాజస్థాన్, పంజాబ్‌ల మీదుగా రవాణా

భోపాల్ ఆగస్టు 28—

మధ్యప్రదేశ్‌లోని బందిపోటు దొంగలకు పాకిస్తాన్ నుంచి ఆయుధాలు అందుతున్నాయని ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి శ్రీ వి. కె. పట్కైచా తెలిపారు

పంజాబ్, రాజస్థాన్ సరిహద్దులగుండా వారికి ఆయుధాలు అందుతున్నాయని, వీటిలో ఆధునిక ఆటోమెటిక్ ఆయుధాలు కూడా ఉన్నాయని ఆయన వెల్లడించారు.

పంజాబ్ రాజస్థాన్ సరిహద్దుల మీదుగా ఈ ఆయుధాలు బందిపోటు దొంగల ముఠాలకు ఎలా అందుతున్నవి. పూర్తి వ్యవహారాన్ని కూలంకషంగా పరిశీలించవలసి ఉన్నదని మధ్యప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పట్కైచా అన్నారు. ఇట్టి ఆయుధాలపై ఉండే ఫ్యాక్టరీ గుర్తులు చెరిపివేయబడుతున్నాయని తెలిపారు.

మధ్యప్రదేశ్‌లోని బందిపోటు దొంగలకు అవసరమైన గ్వాలియర్ డివిజన్‌ను అయిదు అయిదు రోజులు పర్యటించి వచ్చారు. ఈ ప్రాంతంలో మూడు వందల మంచి నాలుగు వందలమంది బందిపోటు దొంగలు వున్నారు.

మంత్రిమండలి ముందు తాను సేకరించిన వివరాలను ఉంచి, బందిపోటు దొంగల నిర్మూలనకు సమగ్రాత్మకమైన చర్యలను అలోచిస్తామని పట్కైచా తెలిపారు.

సెప్టెంబర్, అక్టోబర్ నెలలలో బందిపోటు దొంగల నిర్మూలనకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం విస్తృతంగా చర్యలను తీసుకుంటుంది.

కొన్ని తరాల తరబడి ప్రజలకు ఉన్న ఈ పీడను మూలిపివడానికి ప్రభుత్వం గట్టి చర్యలను తీసుకొని ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించగలదని ఆయన అన్నారు.

ఒక్క గ్వాలియర్ డివిజన్‌లోనే కాక, మొరెనా, భిండ్, శివపురి జిల్లాలలో బందిపోటు దొంగల పీడ అధికంగా ఉన్నది. ఈ ప్రాంతాలలోని ప్రజల సామాజిక ఆర్థిక పరిస్థితుల అభివృద్ధికి కృషి జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

గ్రామ రక్షణ కమిటీలను పటిష్ఠం చేసి బందిపోటు దొంగల నిర్మూలనలో ప్రజా సహకారాన్ని రాబట్టడానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం పూనుకొంటుంది. స్వీయ రక్షణకు ప్రజలకు ఆయుధాలను ఇస్తాము. ఈ ప్రాంతాలలో పోలీస్ సిబ్బంది పటిష్ఠం చేయబడుతుంది.

తనిఖీ చర్యలు

వివిధ పోలీస్ స్టేషన్‌లను అకస్మాత్తుగా తనిఖీకి వారు అక్రమత్తంగా వ్యవహరిస్తున్నది, తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నది లేనిది తెలుసుకోవడానికి మధ్యప్రదేశ్ ఎలుగుత్వం ఆదేశించింది. బందిపోటు దొంగలపీడ నిర్మూలనలో ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలలో ఇది ఒకభాగం.

పూనావిహార్ పోలీసు స్టేషన్‌కు మధ్యరాత్రి వెళ్ళి తాము తనిఖీ యాగా డ్యూటీపై వుంటామని కానిస్టేబుళ్ళు లేదంటే "పెట్రోల్ పోలీస్ సేవకు రాత్రి రెండు గంటలకు వెళ్ళి చూడగా 7.30 గంటల తర్వాత డ్యూటీలోనికి వచ్చిన హెడ్‌కానిస్టేబుల్ ఎవ్వరూ లేమ చేయలేదు నిద్రపోకూడా ఉన్నారని ఉప ముఖ్యమంత్రి సూచించారు.

జైపూరి కాలనీలో మధ్య బదుగుడు బందిపోటు దొంగలను హతమార్చారు. బేళా వాడి వద్ద దొంగలు ఆసహరించుకొని వెళ్ళిన ఇద్దర్ని విడిపించారు.

ఆహార ధాన్యాలకు సంబంధించి స్వేచ్ఛా వ్యాపారం

మధ్య ప్రదేశ్ ఆహార మంత్రి సుముఖత

భోపాల్, ఆగస్టు 28— దేశంలో ఆహార ధాన్యాలకు సంబంధించి స్వేచ్ఛా వ్యాపారం ప్రవేశపెట్టడం మంచిదని మధ్యప్రదేశ్ ఆహార మంత్రి శ్రీ ఆర్. పి. శర్మ మొన్న ఇక్కడ అన్నారు.

సర్దీయారీ అహమ్మద్ కిద్వాయ్ కేంద్ర ఆహార మంత్రిగా ఉన్నప్పుడు అనుసరించిన విధానమే మంచిదని ఆయన అన్నారు.

శ్రీ కిద్వాయ్ ఆహారధాన్యాల మీదకంట్రోలును తొలగించారు అయితే ఈ చర్య తీసుకోడానికి ముందు దేశంలో పంట సమృద్ధిగా పండాలని ఆయన అన్నారు. ఈసంవత్సరం వానాకాలపంట సంతృప్తికరంగా ఉండగలదని, తద్వారా ఆహారసమస్య చాలవరకు పరిష్కారం కాగలదని ఆయన అన్నారు.

లోకంతీరు

"ఇంకో అయిదు పైసలు ఎక్కువ ఇస్తాగాని, ఈమొరార్జీకాఫీ తీసుకుపోయి, పంచదార కాఫీ పట్టుకురా"

తూర్పు పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకుల దుస్థితి

అస్సాం, త్రిపురలకు కాందిశీకుల రాక

న్యూఢిల్లీ ఆగస్టు 28—

తూర్పుపాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాకుల స్థితి చాలా దుర్భరంగా ఉన్నదని, వారిని అస్సాంలోకి రానివ్వకుండా ప్రభుత్వం నిషేధించడంవల్ల తూర్పు పాకిస్తాన్ అల్పసంఖ్యాకుల ఇబ్బందులు పెరిగాయని ఇక్కడికి వచ్చిన అధికార ప్రతినిధివర్గం తెలిపింది.

ఈ ప్రతినిధి వర్గం ప్రధాని ఇందిరను కేంద్ర ఎలుగుత్వంలో ఉపమంత్రులుగా కలసి ఉన్నారు. ఎలుగుత్వం తూర్పు పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకులపై పరిధిగల నిషేధాలవల్ల ఏర్పడిన ఎత్తిడిని నివేదించింది తూర్పు పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాకులను అదుకొని భారత ప్రభుత్వం వారికి తోడ్పడాలని ఈ ప్రతినిధివర్గం కోరింది.

కేంద్ర ప్రభుత్వం నియమించిన పునరావాస సమీక్ష కమిటి చైర్మన్ శ్రీ ఎన్. సి. చటర్జీ నిన్న ఢిల్లీలో సమావేశమైన సభ్యులకలసి ఈ వ్యవహారంలో తమకు సాధ్యం కల్గించు కోవలసిందిగా కోరారు.

పునరావాస సమీక్ష కమిటి చైర్మన్ శ్రీ ఎన్. సి. చటర్జీ తమ కమిటికి నివేదించే అంశాల పరిధిని విస్తరించడానికి తాము ఈ వ్యవహారంలో ఏమీ చేయలేమని తెలిపారు. ఆయన కూడా ప్రధానితో ఈ విషయాన్ని చర్చించారు.

త్రిపుర అస్సాంలకు కాందిశీకులు

షిల్లాంగ్ ఆగస్టు 28 — అస్సాం, త్రిపురలకు తూర్పు పాకిస్తాన్ నుంచి కాందిశీకులు అధికంగా వస్తున్నారు. అస్సాంలోని కచార్ జిల్లాకు త్రిపురకు కలిసిన కొన్ని వారాలలో రెండు వేలమంది కాందిశీకులు వచ్చారు. త్రిపుర నుంచి అస్సాంలోని కచార్ జిల్లాలోకి ఈ కాందిశీకులు ప్రవేశించకుండా అగు చర్యలను తీసుకొనమని అస్సాం ఎలుగుత్వం త్రిపుర ప్రభుత్వాన్ని కోరింది.

దేశ విభజన తర్వాత అస్సాంకు ఏడు లక్షల కాందిశీకులు వచ్చారు, వీరిలో ఇంకా 12 వేల కుటుంబాలు శిబిరాలలోనే ఇంకున్నాయి వీరికి పునరావాస సౌకర్యాలను కల్పించవలసి ఉన్నది.

పశ్చిమబెంగాల్‌లో బియ్యం రేషన్ తగ్గింపు

కలకత్తా ఆగస్టు 28 — పశ్చిమబెంగాల్ ప్రభుత్వం రేషన్ ప్రాంతాలలో వయోజనులకి వారానికి ఇచ్చే బియ్యంలో మూడు గ్రాములను తగ్గించడానికి నిర్ణయించింది.

ఇంతవరకు పశ్చిమ బెంగాల్‌లో వారానికి వయోజనులకు అయిదువందల గ్రాముల బియ్యాన్ని ఇస్తున్నారు. ఇది నాలుగువందల గ్రాములకు తగ్గించబడుతుంది.

పశ్చిమబెంగాల్ ప్రభుత్వం వద్ద గల ఆహార నిలవలు కేంద్రం నుంచి అందే వరసలను దృష్టిలో వుంచుకొని తప్పనిసరిగా ఎలుగుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకొనవలసి వచ్చింది. రేషన్‌లో తగ్గించే మూడు గ్రాముల బియ్యం బదులు గోధుమను ఇవ్వాలని పశ్చిమ బెంగాల్ ఎలుగుత్వానికి అవకాశం లేకుండా పోతున్నది. రెండువేలకు పైగా బియ్యం రేషన్‌ను 750 గ్రాములనుంచి అయిదు తండల గ్రాములకు తగ్గించారు.

కేంద్ర న్యాయ శాఖ హిందీ సలహా సంఘం

న్యూఢిల్లీ, ఆగస్టు 28 — కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ హిందీ సలహా కమిటీలో శ్రీ కె. కె. నాయర్ ఎం. పి. సభ్యునిగా నియమించబడ్డారు.

కేంద్ర శాసనాలను హిందీలోనికి అనువదించే విషయంపై ఈ కమిటీ ప్రభుత్వానికి సలహాలు ఇస్తుంది. హిందీలో న్యాయపరిభాషిక పదాలను ఏర్పాటు చేస్తుంది.

హైదరాబాద్ మేయర్‌గా శ్రీ కొండారెడ్డి ఎన్నిక

డిప్యూటీ మేయర్‌గా శ్రీ నరశింహాచార్యులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 28—

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్‌గా కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. కొండారెడ్డి పెద్ద మెజారిటితో ఎన్నికైనారు.

శ్రీ కె. కొండారెడ్డికి 78 ఓట్లురాగా సభ్యుడు శ్రీ ఇ. వి. పద్మనాభన్‌కు 10 ఓట్లు వచ్చాయి.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ నరసింహాచార్యులు డిప్యూటీ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

94 మంది సభ్యులుగల కార్పొరేషన్‌లో 55 మంది కాంగ్రెసు సభ్యులు వున్నారు.

ఈ ఎన్నికల ఫలితాలను పదవీ విరమణ చేస్తున్న మేయర్ శ్రీ అక్బర్ అలీ నసీరి ప్రకటించారు.

ఈ ఎన్నికల ఫలితాలను తెలుసుకోవడానికి కార్పొరేషన్ హాలులోకి జనం విపరీతంగా వచ్చారు. గ్యాలరీలన్నీ ప్రేక్షకులతో కిటకిటలాడిపోయాయి.

శ్రీ అక్బర్ అలినసీరి ఎన్నికల ఫలితాలను ప్రకటించగానే గ్యాలరీలలో కూర్చున్నవారు పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేశారు.

శ్రీ కొండారెడ్డి హిమాయత్ నగర్ వియోజక వర్గం పక్షాన నిలుచున్నారు.

మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఎన్. వెంకట రామారావుడు కొత్త మేయర్‌కు పూలమాలలు అలంకరణజేశారు.

కార్పొరేషన్‌లోని వివిధ పక్షాల సభ్యులు శ్రీ కొండారెడ్డిని శ్రీ నరశింహాచార్యులను అభినందిస్తూ ప్రసంగాలు చేశారు.

మేయర్ ఎన్నికకు ముందు ఒక గంట సేపు తతంగం జరిగింది.

మేయర్ పదవికి శ్రీ పద్మనాభన్ గత మూడేళ్ళ నుంచి పోటీ చేస్తూనే వున్నాడు.

ఎన్నికల తతంగం

మధ్యాహ్నం రెండుగంటలకు కార్పొరేషన్ సమావేశమైనప్పుడు పబ్లిక్ గ్యాలరీలన్నీ ప్రజలతో కిటకిటలాడిపోయాయి. ప్రెస్ రిపోర్టర్లు స్థానాలకొరకు ఎంతో కష్టపడవలసివచ్చింది.

హాల్‌లో ప్రవేశించడానికి విజిటర్స్‌కు అందరికీ "పాసీ"లు ఇచ్చారా అని ఒక సభ్యుడు ప్రశ్నించాడు. వారికందరికీ పాసీలు ఇచ్చామని శ్రీ నసీరి చెబుతూ వుండగానే గ్యాలరీలను కాళీచేసి వెళ్ళి పొండని కార్పొరేషన్ సెక్రటరీ అరవడం వినవచ్చింది. ప్రేక్షకులలో కొంతమంది మేయరును పంతోషించి మాట్లాడడం ప్రారంభించారు. దీనితో సభలో గందరగోళం ప్రారంభమయినది. ఇది చాలా అభ్యంతర తరమైన విషయమని ఒక రిపోర్టర్ పేర్కొనగానే ఒక ప్రేక్షకుడు నిండా పూర్వకంగా మాట్లాడడం ప్రారంభించాడు.

దీని తర్వాత రిపోర్టర్లు అందరూ సభ నుంచి వాకౌట్ చేశారు. మొక్కవారలేనిదిగా రిపోర్టర్లకు శ్రీ నరసింహాచార్యులు తదితరులు సమాధానం చెప్పారు.

నిబంధనల ప్రకారం పోలింగ్ మధ్యాహ్నం మూడు గంటలనుంచి ఆరు గంటలవరకు జరగాలని వుండగా సంతకంపై ముందుగా పోలింగ్ జరగకూడదని సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ గోస్వామి అన్నారు. విస్తృత కాలం తర్వాతనే తన ఓటు వేస్తానని శ్రీ నరశింహాచార్యులు పట్టుపట్టారు. దీని పర్యవసానంగా ప్రతిపక్ష సభ్యులు పరిత్యాగాలు ముగుస్తుండగా ఓట్లు వేశారు. దీనితో ఎన్నికల ఫలితాలను సాయంత్రం ఆరు గంటలకు ప్రకటించారు.

పెట్రోల్ రవాణాపై ఆంక్షల కొనసాగింపు ప్రశ్న

అరబ్ రాజ్యాలలో తీవ్ర విభేదాలు

కథ్మాండూ ఆగస్టు 28—

వచ్చే మంగళవారంనాడు ప్రారంభం కానున్న అరబ్ శిఖరాగ్ర సభకు ఆరు అంశాలతో రూపొందించిన అజెండా ముసాయిదాను నిన్న రాత్రి 13 అరబ్ రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశం అంగీకరించింది.

ప్రారంభంలో ఈ విషయమై చర్చలు జరిగినప్పుడు అమెరికా, బ్రిటన్‌లకు పెట్రోల్ రవాణాపై విధించిన నిర్బంధాలను కొనసాగించే సమస్యపై భిన్నాభిప్రాయాలు ప్రకటితమైనాయి.

ఇరాక్, లిబియాలు రెండు పాశ్చాత్య రాజ్యాలపై విధించిన నిర్బంధాలను అరబ్ రాజ్యాలు కొనసాగించాలనికోరగా, పెట్రోల్ సరఫరాచేసే దేశాలైన సౌదీ అరేబియా, లిబియా, కువైట్ ప్రతినిధులు ఈ చర్య పరిణామంగా ఆదాయాన్ని కోల్పోవలసివస్తున్నదని వాదించారు.

శిఖరాగ్ర సభకు సమర్పించనున్న ఆరు అంశాల అజెండా పశ్చిమ అరబ్ రాజ్యాలపట్ల అవలంబించవలసిన పెట్రోల్ విధానాన్ని పరిష్కారం సూచించడంలేదు. కాని, ఇజ్రాయెల్‌ను సమర్థించే దేశాల విషయంలో అరబ్ రాజ్యాలు ప్రవేశపెట్టిన ఆర్థిక ఆంక్షలను వదిలివేయాలని ఈ అజెండా విధానాన్ని చేస్తున్నది.

సైనిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో ఇజ్రాయెల్ దురాక్రమణ ఫలితాలన్నిటిని పిర్యాదులిందడానికి అరబ్ రాజ్యాలు సమైక్యకృషి జరపాలని కూడా అజెండా సూచిస్తున్నది

సౌదీ అరేబియా పెట్రోలు ఆంక్షలను కొనసాగింపు ప్రతిపాదనను ప్రతిఘటించింది. అది ప్రయోజనరహితమైనదని సౌదీ అరేబియా వాదించింది.

బ్రిటిష్, అమెరికన్ బ్యాంకుల నుంచి తన నిధులను ఉపసంహరించుకోవాలన్న సూచనను కూడా సౌదీ అరేబియా వ్యతిరేకించింది.

అరబ్ రాజ్యాల విదేశాంగమంత్రుల సమావేశం నిన్న ఇక్కడి సమావేశమైంది అరబ్ శిఖరాగ్రసభ ఆగస్టు 29 వ తేదీన ప్రారంభమవుతుంది.

శిఖరాగ్ర సభ అజెండాలో ఎమెన్ సమస్యను చేర్చకపోయినప్పటికీ సౌదీఅరేబియా, ఈజిప్టు ఈ సమస్యను చర్చించి, ఒప్పందాన్ని కుదుర్చుకొనే అవకాశాలు కలవని భావిస్తున్నారు.

ధరలు, వేతనాల స్తంభన

ఉపప్రధానితో రిజర్వుబ్యాంకి గవర్నర్ చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 28 — రిజర్వు బ్యాంకి గవర్నర్ శ్రీ ఎల్. కె. ఝా నేడు ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయిని తిరిగి కలుసుకొన్నారు

ఇతర విషయాలతోపాటు బ్యాంకులపై ప్రభుత్వం యాజమాన్యం, ధరలు, వేతనాలు, ఆదాయం స్తంభింపచేసే ప్రతిపాదనలను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది

రిజర్వు బ్యాంకి గవర్నర్ ఉప ప్రధానిని ఇంతకు పూర్వం మూడు సార్లయినా కలుసుకొన్నారు.

ప్రధాని మీనాక్షి దేవాలయ సందర్శన

మదురై, ఆగస్టు 28—ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కొడైకెనాల్‌నుంచి మదురైకు వచ్చి విమానంలో మద్రాస్ వెళ్ళారు. మదురైలో పది నిమిషాలు మీనాక్షి దేవాలయాన్ని దర్శించారు.

1967 ఆగస్టు 29 మంగళవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
శ్రావణ బహుళ నవమి
నవమి : రా॥ 8.31 రోహిణి : సా॥ 9.21
వర్జ్యం : సా॥ 3.16 నుంచి 4.57 వరకు

1967 ఆగస్టు 30 బుధవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
శ్రావణ బహుళ దశమి
దశమి : రా॥ 9.59 మృగశిర : సా॥ 10.48
వర్జ్యం : రా॥ 7.24 నుంచి 9.04 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

బీహార్ సంక్షోభం

బీహార్‌లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం పుండేదీ, పూడేదీ - మే మిది వ్రాస్తున్న సమయానికి తెలియరాలేదు రెండిటికీ అవకాశాలున్నాయి. ఊడడమే జరిగితే, అది జనరల్ ఎన్నికల తర్వాత పడిపోయిన మొదటి కాంగ్రెసేతర ప్రభుత్వం కాగలదు

అసలు సంక్షోభం ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ బి. పి. మండల్ యునైటెడ్ ఫ్రంట్‌లో భాగస్వామిని అయిన ఎస్. ఎస్. పి. కి, మంత్రి పదవికి రాజీనామా ఇవ్వడంతో వచ్చింది. ఆయన పార్లమెంటుకు ఎన్నికయ్యారు. అసెంబ్లీలో ఆయనకు సభ్యత్వం లేదు. ఆయనను మంత్రివర్గం నుంచి తప్పుకుని పార్లమెంటుకు వెళ్ళవలసిందిగా కొంతకాలంగా ఎస్. ఎస్ పి. నాయకత్వం ఒత్తిడి చేస్తున్నది. కాని, శ్రీ మండల్ నిరాకరిస్తున్నారు. చివరికి ముఖ్యమంత్రి సన్నిహితులు చెబుతున్నట్టు ఆయనను బర్తరఫ్ చేయడం జరిగినా, లేక స్వయంగా ఆయనే రాజీనామా ఇచ్చినా, మొత్తంపై శ్రీ మండల్ మంత్రిపదవి పోయింది. తన పార్టీకి రాజీనామా ఇచ్చి "శోషిత్ దళ్" అనే పేరుతో కొత్త పార్టీని స్థాపించారు.

ఈ కొత్త పార్టీలో శ్రీ మండల్‌తోపాటు ఎందరు సభ్యులు ఫ్రంట్ నుంచి చీలిపోయి చేరనున్నారనే దానిపై బీహార్ మంత్రివర్గం భవితవ్యం ఆధారపడుంది. శ్రీ మండల్ చెబుతున్నట్టు శోషిత్‌దళ్ సభ్యుల సంఖ్య 40 వరకు వుండేపక్షంలో యునైటెడ్ ఫ్రంట్ మెజారిటీ పార్టీ కాకతప్పదు. దాని మంత్రివర్గం పడిపోకతప్పదు. కాని, ఆ విధంగా జరగబోదని, కాంగ్రెసు నుంచి కొందరు తమతో చేరబోతున్నారని ఫ్రంట్ నాయకత్వం చెబుతున్నది. ఏమి జరిగేదీ నేడో రేపో తెలిపోతుంది.

ఫ్రంట్ ప్రభుత్వం పడిపోయే పక్షంలో శ్రీ మండల్ పార్టీ కాంగ్రెసుతో కలిసి కొత్త మిశ్రమ ప్రభుత్వాన్ని స్థాపిస్తుందా? 318 మంది సభ్యులుగల శాసనసభలో 132 మంది కాంగ్రెసు సభ్యులు. మరి 40 మంది శోషిత్ దళ్ సభ్యులు చేరితే ప్రభుత్వం స్థాపించవచ్చు. దానికి శ్రీ మండల్ నాయకత్వం వహించవచ్చు.

ఫ్రంట్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి, తిరిగి అధికారంలోనికి రావడానికి కాంగ్రెసు తహతహలాడి పోతున్నది ఇరవై ఎళ్ళు అధికారం రుచి మరిగినందువల్ల ఐదునెలలు ప్రతిపక్షంగా వుండగల ఓర్పుకూడా దానికి లేకపోయింది; క్రిందటి నెలలో ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ప్రయత్నించి విఫలమైంది. ఇప్పుడు శ్రీ మండల్‌ను అడ్డుపెట్టుకుని మరొక యత్నం చేస్తున్నది.

మిశ్రమ ప్రభుత్వాల అస్థిరత, అవి ఎడుర్కొంటున్న అంతర్విభేదాలు వివిధ రాష్ట్రాలలో అనుదినం ప్రత్యక్షంగా కనబడుతున్న విషయమే. కనీసపు కార్యక్రమం ప్రాతిపదికపై కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడినప్పటికీ, విధానాల అమలు విషయం దగ్గిరికి వచ్చేసరికి వివిధ పక్షాలమధ్య పొంతన కుదరడంలేదు. బెంగాల్ సంగతి సరేసరి. యు.పి. లో కూడా ఉర్దూను రెండవ అధికార భాషగా చేయాలన్న సమస్యపై జనసంఘం మిగతా పార్టీలతో తీవ్రంగా విభేదిస్తున్నది. ఇజ్రాయెల్‌ను సమర్థించడం గిట్టక ఒక మంత్రి స్వతంత్ర పార్టీకి రాజీనామా ఇచ్చాడు. ఈ విధంగా జాతీయ, అంతర్జాతీయ విధానాలలో ఏకీభావం లేని కాంగ్రెసేతర మిశ్రమ ప్రభుత్వాలు దాదాపు అన్ని రాష్ట్రాలలోను ఒకుదుడుకులకు లోనై, పరిపాలనా సౌష్ఠవానికి సయితం భంగం కలుగుతున్నది. అయినప్పుడు కాంగ్రెసు బీహారులో మిశ్రమ ప్రభుత్వ స్థాపనకు అంగీకరించడం ఎంతవరకు సమంజసం?

ఒకవేళ అంగీకరిస్తే, శ్రీ మండల్ నాయకత్వాన గల శోషిత్ దళ్ తన కార్యక్రమాన్ని అంగీకరించే ప్రాతిపదికపైనే మిశ్రమ ప్రభుత్వాన్ని స్థాపించడం యుక్తంకాదా? లేకపోతే, ఇతర మిశ్రమ ప్రభుత్వాలెదుర్కొంటున్న సమస్యలే దాన్ని కూడా ఎదుర్కోవా?

శ్రీ బి. పి. మండల్ రెండున్నర ఏళ్ళక్రిందటివరకు కాంగ్రెసు సభ్యులే. దాని విధానాలతో విభేదించి ఎస్. ఎస్. పి. లో చేరారు. ఇప్పుడు తిరిగి కాంగ్రెసుతో కలిసి మిశ్రమ ప్రభుత్వాన్ని ఆయన ఏర్పాటు చేయదలచడం ఆయన అవకాశవాదాన్ని నిరూపించడం లేదా? ఈ రెండున్నర ఏళ్ళలో కాంగ్రెసు విధానాలు ఏమంతగా మారినవని? యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం పనిచేస్తున్న తీరు సచ్ఛక రాజీనామా ఇచ్చినట్టు ఆయన చెబుతున్నారనుకోండి. కాని ఆయన ఎస్ ఎస్ పి. నాయకత్వం కోరినట్టు పార్లమెంటుకు వెళ్ళకపోవడం, మంత్రి పదవిని అంటిపెట్టుకోవడం, ఇక విధిలేక రాజీనామా ఇచ్చి తన నాయకత్వాన కాంగ్రెసుతో కలిసి మరొక ప్రభుత్వాన్ని ఏర్పరచ దలచడం మొదలైనవన్నీ ఆయన చిత్తశుద్ధిపై నమ్మకం కలిగించడంలేదు. ఇట్టి వ్యక్తిని విశ్వసించి కాంగ్రెసు తిరిగి అధికారం చేపట్టబోవడం ఏమంత వివేకమో బోధపడడంలేదు.

యాత్రా పరిశ్రమ

ప్రపంచంలోనే ప్రాచీన తమ నాగరికతలలో మనది ఒకటికాదా? మనదేశంలో వున్నన్ని చారిత్రక స్థలాలు, పుణ్యక్షేత్రాలు మరెన్ని దేశాలలో వున్నాయి? ఇక్కడి ప్రకృతి రామణీయకమైనా, వైచిత్ర్యమైనా ఏ దేశానికి తీసిపోతుంది? అయినా, ఎందువల్ల మన దేశం విదేశీయాత్రికులను ఆకర్షించడంలో బ్రిటన్‌కు, ఇటలీ స్విట్జర్లాండ్ ఫ్రాన్సు మొదలైన పశ్చిమ దేశాలకు వెనుకబడి వుంటున్నది?

పశ్చిమ దేశాలేకాదు! మన చుట్టుప్రక్కల గల చిన్న చిన్న దేశాలతో సయితం మనం మన దేశ విస్తీర్ణానికి తగిన మేరకు పోటీ చేయలేకపోతున్నాము. ఎందువల్ల?

ఒక పెద్ద లోపం ఇండియా ప్రభుత్వ మేమి, ప్రజలేమి వినోద యాత్రలను ఒక పరిశ్రమగా గుర్తించలేదు; ఒక లాభసాటి వ్యాపారంగా పెంపొందించలేదు.

ఇప్పుడిప్పుడే ఇండియా ప్రభుత్వం వినోద యాత్రికులను ఆకర్షించడంపట్ల శ్రద్ధ సడలుపులను ప్రదర్శిస్తున్నది. ఒక పరిశ్రమగా వినోద యాత్రలను పెంపొందించాలని కుతూహలపడుతున్నది. అయితే, దీనికై కృషి మాత్రం నత్త నడకను పోలి నడుస్తున్నది.

ఈ ఏడాది అంతర్జాతీయ వినోద యాత్రా సంవత్సరంగా బహుజాతిసమితి గుర్తించింది. ఇందులో ఇండియాకూడా పాల్గొంటున్నది. కాని, ఇందుకు తగు సౌకర్యాలు లేని కారణంగా ఈ ఏడాదికూడా చెప్పుకోదగు అభివృద్ధిని మనం సాధించలేకపోవచ్చు.

ఇట్టి సౌకర్యాలు మన పెద్ద నగరాలలో వుండవచ్చుగాని, వినోదయాత్రికులు బొంబాయి, ఢిల్లీ, కలకత్తా వంటి నగరాలను చూడడానికే పనికట్టుకుని రారుకదా? ఎన్నో చారిత్రక, శిల్ప వైదగ్ధ్యగల ప్రదేశాలున్నాయి. వాటిని యాత్రా కేంద్రాలుగా పెంపొందించాలి. వాటికి ప్రయాణ సౌకర్యాలను, అక్కడ వసతి, భోజన, తదితర సౌకర్యాలను వృద్ధిచేయాలి. ఇక్కడ వున్నన్నినాళ్ళు విదేశీయులు ఏ ఇబ్బందీ లేకుండా గడపగలిగే విధంగా చూడాలి. ఇక్కడినుంచి స్వదేశానికి వెళ్ళిపోయిన తర్వాత మనదేశపు మధురస్మృతులు వారికి చిరకాలం వుండేవిధంగా చూడాలి.

వినోదయాత్రికులనేకాదు; తీర్థయాత్రికులను కూడా మనం ఆకర్షించగలగాలి. కోటాను కోట్ల బౌద్ధులకు మనది పవిత్ర దేశం. ఈనాడు జైన్ బౌద్ధమతం జపాన్‌నుంచి యూరప్, అమెరికాలకు ప్రాకుతున్నది. ఈ బౌద్ధ మతశాఖ ప్రవర్తకుడు నాగార్జునాచార్యుడు. ఆయన నివసించిన నాగార్జునకొండ ప్రదేశాన్ని చూడ్డానికి ఎవరు ఇష్టపడరు? సాంచీ, సారనాథ్‌ల వలె దాన్ని యాత్రాస్థలంగా ఎందుకు వృద్ధి చేయరాదు? హజ్ యాత్రికులకు కల్పిస్తున్నట్టుగా, మన దేశానికి రాగోరే బౌద్ధ యాత్రికులకు నౌకా ప్రయాణ సౌకర్యాలను మన మెందుకు కల్పించరాదు?

చతుర్థ ప్రణాళికలో యాత్రాపరిశ్రమాభివృద్ధికి సుమారు 22 కోట్లు కేటాయించారు. అది చాలదు. మనకు అత్యవసరమైన విదేశీ మారకపుద్రవ్యాన్ని విశేషంగా ఆర్జించిపెట్టగల ఈ పరిశ్రమకు అంతకు రెండురెట్లు, మూడురెట్లు ఖర్చుచేసినా నష్టంలేదు.

కమ్యూనిజం విరోధానికి కొన్ని మార్గాలు

నక్సల్‌బారీలో కమ్యూనిస్టులు చేసిన దురాగతాలకు ఎంత అర్థం లేదో కమ్యూనిస్టు వ్యతిరేక శక్తులు కమ్యూనిస్టు విద్వేషానికి కూడా అంతే అర్థం లేదు.

నక్సల్‌బారీ విషయాన్ని ఆలోచిద్దాం టియుస్టా అనే వంతెన ఉత్తర బెంగాల్, అస్సాంలను మిగతా దేశంతో కలుపుతుంది. ఈ వంతెనను పగలగొట్టడానికి ఒక మామూలు బాంబు చాలు. ఈ విషయం చైనీయులకు తప్పకుండా తెలిసి వుంటుంది. ఈ వంతెనను వారు పడిగొడితే అన్నాం. ఉత్తర బెంగాల్‌లతో మనకు భూమిరాన సంబంధాలు ఎప్పుడో పోతాయి. చైనీస్ సేనలు ముందుకు రావడానికి కర్రీబారీ అవకాశమిస్తే, ఇండియా ప్రభుత్వం తన భూతల సైనిక దళాలను ఎటట్టం చేయలేనపుడు, దేశంలో తగినంతగా వంతెనలను నిర్మించలేదని అర్థమవుతుంది.

అయితే టియుస్టా వంతెన పగిలిపోతే, దాన్ని మరమ్మతు చేయవచ్చు. కాని, నక్సల్‌బారీ సంఘటనలు విస్ఫోటమైతే, వాటిని మరమ్మతు చేయడం మాత్రం సాధ్యంకాదు. తిరుగుబాటు తత్వంతో వున్న కొందరు ప్రజలు చైనీస్ సైన్యాలు దేశంలోకి వస్తే వారికి స్వాగతి మిస్తారేమో.

అయితే, నేను కమ్యూనిస్టులను సమర్థిస్తున్నామని భావించకూడదు కమ్యూనిజం చాలా చెడ్డ సిద్ధాంతం. దానికి ప్రాదేశిక వాంఛ లున్నవనడం మన స్వేచ్ఛం. కమ్యూనిస్టు వ్యవస్థలో జీవితం ఎలావుంటుందో మనకు గుర్తించినవి. ఇతరులను గురించినవి జరిగిన విప్లవాలలోనేమి. యుద్ధాలలోనేమి అనేకమంది మరణించడం మనకు తెలుసు. కాని ప్రేడ్ యూనియనీలను తొలగించడానికి, రాజకీయ ప్రత్యర్థులను తొలగించడానికి కమ్యూనిస్టులు చేసే హత్యలు ఇందుకు విన్నమైనవి

అసన్‌సోల్‌కు ప్రేడ్ యూనియన్ కార్యకర్త శ్రీ దూ హత్యపై ఒక్కకమ్యూనిస్టు అయినా సానుభూతి వ్యక్తం చేయలేదు. పోనీ, శ్రీ దూ సుగురించి కమ్యూనిస్టులు చెప్పిన విషయాలన్నీ నిజమనుకున్నా ఆ మాటకాస్త ఆయనను చంపే హక్కు కమ్యూనిస్టులకు లేదు

ఆయనను హత్య చేయడానికి బదులుగా తొగ్గుగలవి కార్మికులపై ఆయనకు గల పట్టుకుబడిని తగ్గించి, ఆయన స్థానంలో తమ యిష్టం వచ్చిన ప్రేడ్ యూనియన్‌ను అక్కడ ప్రవేశపెట్టడానికి కమ్యూనిస్టులు కృషి చేసి వుండవలసింది. బహుశా వారికది సాధ్యమై వుండదు అంటువల్ల ఈ పిడుగైన చర్యకు వారు పాల్పడి వుంటారు.

ఒకప్పుడు గ్రీస్‌లో ప్రెసిడెంట్ ట్రూమన్ రాజకీయ ప్రతిపక్షంగావున్న శ్రీ కాంపెర్డెర్ గ్రీస్‌లోని ప్రేడ్ యూనియన్, పోషకవర్గాలు ఉద్యమాల పరిస్థితి నాకు వివరించారు.

గ్రీస్‌లో 150 మంది ప్రేడ్ యూనియన్, పోషకవర్గాలు నాయకులను కమ్యూనిస్టులు చంపివేశారు. అంతేకాని వారు ప్రజాస్వామిక పద్ధతులలో అక్కడ తమ ఉద్యమాన్ని కొనసాగించలేదు రాజకీయ, ప్రేడ్ యూనియన్ ప్రత్యర్థులను తమ దారికి వచ్చేయడం కమ్యూనిస్టులు అవలంబించే అంతర్జాతీయ ఎత్తడి. కాగా, అసన్‌సోల్‌లో గాని, కలకత్తాలో గాని కమ్యూనిస్టులు అవలంబించినట్టివి కొత్త ఎదానాలేమీ కావు

మరి, కమ్యూనిస్టుల వ్యవహారం ఎలాగైనప్పుడు కమ్యూనిస్టులతో మేము చేతులు ఎందుకు కలుపుతున్నామన్న ప్రశ్నను కొందరు వేస్తున్నారు. మరి

డాక్టర్ రామమనోహర్ లోహియా

ఈ వ్యక్తులు కాంగ్రెసు పార్టీకి గురించి, మన్నన్ని గుండ పేమ ఏమనుకుంటూనా తెలుసుకున్నారా?

కాంగ్రెసు అనే పేడకుప్పలో జీవించే పురుగు వంటిది కమ్యూనిజం. కాబట్టి, మొదట చేయవలసిన పని పేడకుప్పను తొలగించడం, రెండవది ఏమంటే, ఏ మనిషి పూర్తిగా జీవితవని కాని, పురుగున కాని ధాన్యంలేదు పురుగులో మంచి గుణాలున్నా లేక పోయినా, ఎంత చెడ్డమనిషిలోనైనా కొన్ని మంచి గుణాలుంటాయి.

మనుషులలో మార్పులిస్తూ వుంటుంది కాని, కమ్యూనిస్టులలో కలిసివున్న ఇంకా పార్టీలు సత్ప్రవర్తనగాగల, కమ్యూనిస్టులను మాత్రం సత్ప్రవర్తనగలదని ఇటీవల దేశంలో ఒక గట్టి నమ్మకం ఏర్పడింది. కమ్యూనిస్టుల నాయకత్వం కూడా మారుతూ వుంటుంది. కమ్యూనిస్టులు ప్రచారం చేస్తున్న వాటికంటె ఆకర్షణీయమైన భావాలను ప్రచారం చేయగల పార్టీలవుంటే కమ్యూనిస్టులలో మార్పు రాక తప్పదు. మరింత ఆకర్షణీయమైన ఆదర్శాలతో పార్టీలు ఏర్పడినప్పటికీ, కమ్యూనిస్టుపార్టీ మారకపోతే, అది క్రమంగా విచ్ఛిన్నమౌతుంది. దానిలోని పక్షాలు క్రమంగా దానికి దూరమై పోతాయి

దురదృష్టవశాత్తు, దేశంలోని అన్ని రకాల రాజకీయ నాయకత్వంలోను ఒక చెడు మన స్తత్వం ఏర్పడింది. అదివారులు దౌర్జన్యయుతంగా వ్యవహరిస్తే వారిని దండించడమా నాశనమైపోవాలి బాగదుగా ప్రవర్తిస్తే, వారిని దండించడమా అలాగే కమ్యూనిస్టులు హింసాత్మకంగానో, మూర్ఖంగానో వ్యవహరిస్తేవారిని దండించడమేనా? ఇదిదాలా అనాగరికమైన మన స్తత్వం. ఈ రకమైన మన స్తత్వం మనకు కలవ్యవస్థ వల్లవచ్చినట్టు తలిపిస్తున్నది. ఇది చివరికి ముప్పుకులకు. కైస్తవులకు ప్రాకింది. మనకు కావలసింది సైనికాలు. రాజకీయ ప్రత్యాఘరీణత్వం, అన్నింటిని మించి ఆదర్శవాదం అయితే, దేశీయ, విదేశీయ రాజకీయ రంగాలలో బలప్రయోగం అవిచార్యం కాగల దశ ఒక్కొక్కప్పుడు వస్తుందన్న విషయాన్ని నేను కాదనను.

కమ్యూనిస్టులను ప్రత్యామ్నాయంగా ఆకర్షణీయమైన పార్టీ లేదు కనీసం బెంగాల్‌లో అక్కడి రాజకీయ పక్షాలన్నీ దాదాపు ఒకే పద్ధతిపై నిర్మింపబడినట్టివి. చిన్న చిన్న కార్యక్రమాలపై ఇవి అప్పుడప్పుడు పోరాడుకుంటూ వుంటవచ్చు. మధ్య మధ్య చైనా, టిబెట్, రష్యా, హంగరీ మొదలైన సమస్యలపై వీటికి అభిప్రాయభేదాలు వస్తూ వుంటాయి పోనీ, మిగిలిన విషయాలపై కాంగ్రెసు అయినా, కమ్యూనిస్టులైనా, పోలిస్టులైనా, ఫార్వర్డ్ బ్లాక్ అయినా పునాది ఒక్కటే. ఆ రాష్ట్రంలోని విద్యావంతులందరికీ కూడా ఇదే వర్తిస్తుంది.

కమ్యూనిజానికి విన్న క్యూబా సమస్య ప్రాణం దోసింది ఈనాడు వియత్నాం సమస్య దోహదం చేస్తున్నది. ఇక కమ్యూనిస్టు వ్యతిరేకులు టిబెట్, లేదా హంగరీ సమస్య ప్రాణప్రతిష్ఠ చేస్తున్నాయి. మధ్య మధ్య ఈ రెండు శక్తుల శక్తులుకూడా తూర్పు పాకిస్తాన్‌లోని పైనారిటీల సమస్య పై ప్రమోదం పొందాలని చూస్తాయి. తమ అస్తిత్వమిపనే శక్తిగల పార్టీలు ఇలా వ్యవహరించగలవా? పశ్చిమ బెంగాల్, తూర్పు బెంగాల్ ఇరుగు పొరుగులు. ఇరుగు పొరుగులంటే ఇటలీ, ఫ్రాన్సులవలె కాదు. సిరియా, లెబనాన్‌లవలె అని ఇరుగు పొరుగులు. ఇంగ్లండ్, వేల్స్‌లవలె అని ఇవి ఇరుగుపొరుగులు. తూర్పు బెంగాల్‌లో ఉద్యమాలు మందికిపైగా వ్యక్తులు పోలీసులచే దండ్డాయి. కొన్ని వందలమంది జైళ్ళలో వున్నారు. వారి నాయకుడు షేక్ ముజీబుర్‌రహ్మాన్ జైళ్ళలో ఏమి బాధలు పడుతున్నాడో నాకు తెలియదు. కాని, తూర్పు పాకిస్తాన్‌లో జరుగుతున్న ఈ దమన నీతికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లో ఎలాంటి ఉద్యమం జరగలేదేమో అలాంటి ఉద్యమాలు ప్రారంభిస్తే, పాకిస్తాన్‌లో హిందువుల ఎట్టి దమనవిధి మరింత అధికం కాగలదని ఒక వాదం. ఇలాంటివి జరగడం ప్రతి ఉద్యమం సందర్భాలను మామూలే కాని దీనం వల్ల ఏ పార్టీ కూడా ఇలాంటి పన్నుమాలను చేపట్టదంలేదు.

ఇక అస్పృశ్యుల విషయంలో కూడా ఏపార్టీ కమ్యూనిస్టులను సవాలు చేయలేకపోతున్నది. కమ్యూనిస్టుపార్టీ ద్యాంకుల జాతీయకరణ కావాలని కోరితే, మిగిలిన కమ్యూనిస్టు వ్యతిరేక పార్టీలన్నీ దాన్ని బలపరుస్తున్నాయి

బెంగాల్‌లో స్వతంత్రపార్టీ జనసంఘం అంత బలంగా లేకపోయింది. అలాగే అహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించాలనే విషయంపై కూడా అన్ని పార్టీలు ఒకే దోరణిలో మాట్లాడుతున్నాయి.

ఇండియాలో కమ్యూనిజం విషయంలో ఒక విశేషం వుంది. అది ఎక్కువగా తీర ప్రాంతాలలోనే వుంది, అయితే, తీరప్రాంతమంటూ వున్నదని చెప్పలేము. అది ముఖ్యంగా బెంగాల్, మళయాళ ప్రాంతాలలో వుంది. ఆంధ్రదేశంలో కూడా అది బాగా ప్రాకివుండేది. కాని, అది ఇంకా జరగలేదు. దేశం మధ్య ప్రాంతంలో దాన్ని ఒక సిద్ధాంతంగా ప్రజలు అమోదించలేదు.

జాతీయ పునాదులుగల పార్టీని బెంగాల్‌లో నిర్మించకపోతే, అక్కడ కమ్యూనిస్టు పార్టీ బాగా బలపడిపోతుంది ఢిల్లీ ఎంత మొత్తుకున్నా. సత్రికల ఎంగోలేచేసినా కమ్యూనిస్టు వ్యతిరేక పక్షాలు ఎంత అప్పులు గోంచేసినా ప్రయోజనం వుండదు.

పార్టీ ఫిరాయింపులు — భారతీయ ప్రజాస్వామ్యానికి తెస్తున్న చేటు

శ్రీ సి. సి. జోసెఫ్

మొన్న జనరల్ ఎన్నికలనాటి నుంచి శాసన సభ్యులు ఒక పార్టీనుంచి మరొకపార్టీకి తరచుగా మారడం ఇండియాలోని రాష్ట్రాలకు అంటోళన పరుస్తున్నది. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ మన దేశంలో చాలామంది శాసనసభ్యులు పార్టీ మార్చారు. కాని, ఇంత పెద్దమొత్తాన, ఇంత తరచుగా ముప్పెన్నడు వరకూ జరగలేదు.

శాసన సభ్యులను ఎత్తుకుపోవడం, సభ్యులను ఎక్కడో పోట నిర్బంధించి వుంచడం వగైరాలతోపాటు శాసన సభ్యులు తరచుగా పార్టీలు ఫిరాయించడం మనదేశంలో రైతవ దశలో వున్న ప్రజాస్వామ్యానికి తీరని హాని చేకూర్చగలదు. ఎన్నికైన ప్రజా ప్రతినిధులు స్వేచ్ఛగా వ్యవహరించకుండా బలప్రయోగం చేయడాన్ని కొందరు సమర్థిస్తున్నప్పటికీ, కొన్ని పరిస్థితులలో పార్టీ ఫిరాయింపులు సమంజసమైనవేనని కొందరు భావిస్తున్నారు.

కిందటి సంవత్సరం పంజాబ్ నుంచి వేరు చేయబడి నిర్మింపబడిన హరియానా ఈ విషయంలో ముందుగా దారి చూపింది. అక్కడి అధికార పక్షానికి చెందిన కొందరు సభ్యులు పార్టీ ఫిరాయింపు చేయడం వల్ల అది మంత్రివర్గ పతనానికి దారితీసింది.

ఇటీవలమధ్యప్రదేశ్‌లో 31మందిసభ్యులు అధికార పక్షమైన కాంగ్రెసును వదలి ప్రతిపక్షంలో చేరడం వల్ల శ్రీ డి. పి. మిశ్రా మంత్రివర్గం పతనమైనది.

రాజస్థాన్‌లో కొంతకాలంక్రితం జరిగిన పార్టీ ఫిరాయింపులు అక్కడి మంత్రివర్గాన్ని పడగొట్టకపోయినా, అవి అందోళనమాత్రం కలిగించాయి మొన్నజూలైలో గుజరాత్‌లో ఒక కాంగ్రెసు సభ్యుడు పేటు మార్చాడు. దానితో 168 మంది వున్న గుజరాత్ అసెంబ్లీలో కాంగ్రెసు సభ్యుల సంఖ్య 86కు పడిపోయింది.

అళయాలలోగాని, ఆదర్శాలలోగాని భేదాలున్నప్పుడు పార్టీలు మారితే అభ్యంతరలేదు. కాని, స్వలాభంతో పేటు మార్చితే అది తీవ్ర విషయం.

ఈపార్టీ ఫిరాయింపులపై ఇటీవల ఢిల్లీలో జరిగిన ఒక గోష్ఠి విషయం ఈ సమస్యపై దేశంలోని వివిధ భాగాల ప్రముఖులు ఇతరులు ఏమనుకుంటుందీ తెలిసేది ఇందుకు గత 20 సంవత్సరాలలో కాంగ్రెసు నిర్వహించిన పాత్ర కారణమని కొందరు విమర్శించారు.

సిద్ధాంతాలపై విభేదాలతో పార్టీలు మార్చిన వారిని, స్వార్థంతో ఆ పని చేసిన వారిని వేర్వేరుగా చూడాలని కొందరు అభిప్రాయం వెలిబుచ్చారు. ఈ విషయంలో దేశంలోని మేధావుల అభిప్రాయాలను సమీకరించాలని ప్రొఫెసర్ హుమయున్ కబీర్ అనగా, ఒక పార్టీ మారిన సభ్యుడు తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేయడం అవసరమని ప్రముఖ న్యాయశాస్త్రవేత్త, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ పి. ఎన్. సప్రూ సూచించారు.

పార్టీ మారిన శాసన సభ్యుడు తిరిగి ఎన్నికను నిలబడాలని మరొక ఉపన్యాసకుడు ఈ గోష్ఠిలో సూచించాడు.

ఇటీవల జరిగిన ఈ పార్టీ ఫిరాయింపులన్నీ ఆదర్శ విభేదాలవల్లకాక, వ్యక్తిగత స్వార్థంవలన సంకుచిత స్వార్థం కొరకు జరిగినవి ప్రజలందరికీ తెలుసు ఎలాంటి సిద్ధాంతాలేకుండా కేవలం స్వప్రయోజనం కోసం పార్టీ పేటు మారిస్తే అందువల్ల మన ఎన్నికలే ఒక ప్రహసనంగా తయారవుతాయి.

ఈ పార్టీ ఫిరాయింపులను సకాలంలో కనక మనం నిరోధించకపోతే భారతీయ ప్రజాస్వామ్య వ్యవస్థే అచిరాన కూలదు.

ఈ సందర్భంలో ఈ జాడంలో హెచ్చుగా నష్టపడింది కాంగ్రెసు. కాని, అధికారం అళలోకు, ఇతర విధాలుగాను కాంగ్రెసు సభ్యులను తిప్పుకొనడం సాధ్యమైతే.

అదే పద్ధతులను వుపయోగించి కాంగ్రెసు కూడా కాంగ్రెసేతర ప్రభుత్వాలను పడగొట్టగలదు. అందువల్ల లోండ జరిగినదానికి కాంగ్రెసేతర పక్షాలు సంతోషించి ప్రయోజనంలేదు

ఇలా అవకాశవాద రాజకీయ పక్షాలు మంత్రివర్గాలను పడగొట్టడానికి కృషిచేస్తూ వుంటే, మన మంత్రివర్గాలకు, ప్రజాస్వామ్యానికి సుస్థిరత ఎక్కడిదీ? మన ప్రజాస్వామ్యం విలువ ప్రమాదపుటంచులకు పోదా? చాలా మందికి అలాంటి ఆందోళనే కలుగుతున్నది.

నియంతల పాలనలోకి వెళ్ళినదేశాలలో కూడా ముందు ఇలాంటి పోకడలే ఏర్పడడం చూచిన వారు మన దేశం కూడా నియంతల పాలనలోకి పోతుందా? అన్న ఆందోళనను వ్యక్తంచేస్తున్నారు.

మొన్న ఢిల్లీలో జరిగిన గోష్ఠిలో వెల్లడించారు.

పెత్తందారు "అలవాటులో పొరపాటు"



ముజఫర్‌పూర్‌లో ఎమ్.ఏ. విద్యార్థిపై హత్యాప్రయత్నం

పరీక్షలు జరిగే హాలులోనికి చీటీలు పంపే విషయమై విద్యార్థుల మధ్య కొట్లాట

ముజఫర్‌పూర్ (బీహార్) ఆగస్టు 28 — బీహారు యూనివర్సిటీకి చెందిన ఎమ్.ఏ. విద్యార్థి శ్రీ బ్రిజ్‌కిషోర్ సింగ్‌ను విన్న కత్తి పోటు గాయాలతో ముజఫర్‌పూర్ పట్టణ ఆసుపత్రిలో చేర్చారు. అసలు హత్య చేయడానికి నలుగురు విద్యార్థులు ప్రయత్నించినట్టు అతడు పోలీసులకిచ్చిన వాంగ్మూలంలో తెలియజేశాడు. పోలీసులు ఆ నలుగురు విద్యార్థులపై కేసుమీద కేసులు చేశారు

అయితే నిందితులు నలుగురు పరారీలో వున్నట్టు తెలుస్తున్నది.

మొన్న స్థానిక ఎల్. ఎస్. కాలేజీ పరీక్ష కేంద్రంలో జరిగిన సంఘటన ఈ హత్యా ప్రయత్నానికి కారణంగా అతడు తెలిపాడు.

పరీక్ష హాలులో కాపీలు జరగకుండా చూసే నిమిత్తం గాయపడిన విద్యార్థిని, మరికొందరిని మొన్న పిస్టోలతో బెదిరించారని. అయితే పరీక్ష కేంద్రంలోనికి పరమాధానాలను కొట్టుచిట్టీలను వెళ్ళకుండా గాయపడిన విద్యార్థి నిరోధించాడని. అందువల్ల ఆ విద్యార్థులు కత్తిబూని హత్యా ప్రయత్నానికి తలపడ్డారని తెలుస్తున్నది.

విద్యార్థివర్గంలో విపరీతమైన ఉద్రిక్తంగా వున్నందున పట్టణంలో పోలీసు బందోబస్తును కట్టుదిట్టం చేశారు. అంతేకాకుండా బీహార్ యూనివర్సిటీ అపీసు ఎదుటగా సాయుధ పోలీసుల గస్తీని ఏర్పాటుచేశారు.

ఇది ఇలావుండగా బిహార్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ బి. ఏమ్. కె ఖాన్ తన రాజీనామాను సమర్పించిన విషయం విన్న పాట్నా బయలుదేరి వెళ్ళారు.

రాంచీ అల్లర్లు

పరిసర గ్రామాలకు కూడా విస్తరణ

పాట్నా, ఆగస్టు 28 — రాంచీకి సమీపాన వున్న గ్రామాలకు కూడా అల్లర్లు వ్యాపించాయని అధికారిక్యా అందినవి సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

రాంచీకి దగ్గిరగా వున్న గ్రామాలలో మొదటినారిగా విన్న కొన్ని సంఘటనలు జరిగాయని ఆ వార్త తెలుపుతున్నది. అయితే వాటి వివరాలు ఇంకా అందలేదు.

మృతులసంఖ్య 56కు పెరుగుదల

రాంచీలో భాషావివాదం విషయమై జరిగిన అల్లర్లలో ఇంతవరకు 56 మంది [illegible] జరిగినట్టు ఇక్కడకు అధికారిక సమాచారంలభ్యమవుతున్నది.

ఈ అల్లర్లలో మొత్తం 106 మంది గాయపడగా, ఇంతవరకు 800 మందిని అరెస్టు చేయడం జరిగింది.

పట్టణంలో క్రమంగా ప్రశాంత పరిస్థితి ఏర్పడుతున్నట్టు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

గత శుక్రవారంనాడు మెడికల్ కాలేజీ హాస్టల్‌లో సంఘర్షణలవల్ల ఏర్పడిన ఉద్రిక్తత కారణంగా రాంచీ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పని స్తంభించిపోయింది.

ముఖ్యమంత్రి ప్రకటన

రాంచీ పట్టణంలో పర్యటించివచ్చిన పిమట ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా సిన్హ సాయంత్రం ఎత్తికల వారితో మాట్లాడుతూ, రాంచీలో ప్రశాంత పరిస్థితి ఏర్పడుతున్నట్టు చెప్పారు.

పరిస్థితి అదుపులో కి తీసుకొని రావడానికి బీహారు ప్రభుత్వం గైకొన్న చర్యలను వివరాని, హోంమంత్రి ప్రకటించారని శ్రీ సిన్హా చెప్పారు.

ప

వేతనాలు, ధరల స్తంభన ప్రతిపాదన

కరవుభత్యం సమస్య పరిష్కారం అనంతరం తుదిరూపం యిచ్చే సూచన

న్యూఢిల్లీ ఆగస్టు 27 —

కేంద్ర ప్రభుత్వోద్యోగుల నాయకులతో కరవుభత్యం సమస్యపై జరిపిన కీలకమైన సంప్రతింపుల పర్యవసానం తెలిసిన అనంతరం మాత్రమే వేతనాలు, ధరలు, లాభాల స్తంభన ప్రతిపాదనకు తుదిరూపం ఇవ్వడం జరుగుతుందని తెలుస్తున్నది.

ఇన్‌ప్లేషన్‌తో దెబ్బతిన్న ఆర్థికవ్యవస్థకు నష్టదారులను చేకూర్చాలని ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ తీవ్ర కృషి చేస్తున్నారు ఈ కృషిలో అంతర్భాగంగా ఆయన ధరలు, వేతనాల స్తంభనను కీలకాంశంగా పరిగణిస్తున్నారు.

శ్రీ దేశాయ్ తన ప్రతిపాదనలను స్థూలంగా ఇంతకు పూర్వమే వ్యక్తపరచారు. ధరలను అదుపులోకి తీసుకురావడం, దొంగ బిల్లదారపై కఠినంగా చర్య గైకొనడం, వేతనాల హెచ్చింపును ఆరికట్టడం, లాభార్జనకు స్వస్తి చెప్పడం వంటి ప్రతిపాదనలను గురించి పరిశీలించడం జరుగుతున్నది.

కరువు భత్యం సమస్యపై రాజీకుదరగలదనే ఆశాభావంతో వివరాలను రూపొందిస్తున్నట్టు తెలియవచ్చింది.

బీహార్ అసెంబ్లీలో పార్టీల బలాబలాలు

పాట్నా ఆగస్టు 27— బీహార్ అసెంబ్లీలో పార్టీల బలాబలాలపై కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ లీడర్ శ్రీ కేదార్ పాండే యిచ్చిన అంచనా:

బీహార్ అసెంబ్లీలో మొత్తం 318 మంది సభ్యులున్నారు. ఎన్నికలలో కాంగ్రెసు 128 సీట్లలో గెలుపొందింది. అయితే ఒక సభ్యుడు అధికార పక్షానికి వెళ్ళిపోయాడు. ఇద్దరు ఇండిపెండెంట్స్ అధికారపక్షం నుండి వచ్చి కాంగ్రెసులో చేరారు. దాంతో కాంగ్రెసు బలం 129 కి పెరిగింది. మరొక ముగ్గురు ఇండిపెండెంట్స్ ఇప్పుడు కాంగ్రెసులో వున్నారు.

313 మంది సభ్యులుగల అసెంబ్లీలో కాంగ్రెసు, లోపర్‌డన్ సభ్యులు 164 కాగలరు. మిశ్రమ ప్రభుత్వానికి పూర్తి మెజారిటీ వుంటుంది.

బీహార్ గవర్నర్‌తో శ్రీ మండల్ భేటీ

పాట్నా, ఆగస్టు 27— బీహార్‌లో కొత్తగా ఏర్పాటైన లోపర్ దళ్ నాయకుడు శ్రీ బి. పి. మండల్ నేటి మధ్యాహ్నం ఒంటిగంటకు గవర్నర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్‌ను కలుసుకొని అరగంట సేపు చర్చలు జరిపారు.

రాష్ట్రంలోని తాజా పరిణామాలను గురించి, ఆ పరిణామాలవల్ల తన వైఖరిని గురించి శ్రీ బి పి మండల్ గవర్నర్ అనంతశయనం అయ్యంగార్‌కు తెలిపారని తెలుస్తున్నది.

రాష్ట్రంలోని తాజా పరిణామాలను గురించి చర్చించడానికి గవర్నర్ రాంచీనుండి నేటి ఉదయం ఇక్కడికు తిరిగి వచ్చారు.

శ్రీ లఖన్‌లాల్ కపూర్ వైఖరి

కాంగ్రెసు లోపర్‌డన్ మిశ్రమ సంపర్కం అటలు పర్వతం కావని, దాని లక్ష్యం నిర్దిష్టంగా బోధించిన ప్లాట్‌ఫారం అని రాష్ట్ర ప్రజాసోషలిస్టు పార్టీ కార్యదర్శి అయిన శ్రీ లఖన్ లాల్ కపూర్ అన్నారు.

"వాళ్లు చెప్పేదు ఉన్నంత సంఖ్యాబలం. అనగా ప్రస్తుత మంత్రివర్గాన్ని పతనం చేయగలంత ఇంత వాళ్ళకు వుందో లేదో సందేహాస్పదమే. బుకాయించి, అబద్ధాలు చెప్పి వారు వారి లక్ష్యాన్ని నిర్దేశించేసుకోలేరు. కాంగ్రెసుకున్న ప్రతిష్ఠ ఏమిటో అందరికీ తెలుసు పోగా, మంత్రి ప్రభుత్వం అనేక విజయాలు సాధించినది. ప్రజలలో దానికి వున్న ప్రతిష్ఠను, అది మూటగొన్న ప్రజాభిమానాన్ని ఓడించడం కాంగ్రెసు కూడా కాదనలేదు."

ధన్‌బాద్ వద్ద ఇనుపగ్రాల కొట్లాట

కాల్పులలో అరుగురికి గాయాలు

ధన్‌బాద్, ఆగస్టు 27— ఒక్కడ కు అయిదు మైళ్ళ దూరంలో వున్న ఒకటిన్ పూర్ కాలనీలో ఒక పొలంలోని మొక్కజొన్న పంట విషయమై తగాదావచ్చి ఇరువర్గాల వారు కొట్లాడుకున్నారు. ఆ సందర్భంలో జరిగిన కాల్పులలో అరుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను ఇక్కడి సివిల్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్చారు.

కొట్లాట జరిపిన కాలనీ యజమాని శ్రీ పి. పి. ముఖర్జీని అరెస్టు చేశారు.

కాలనీ యజమాని సాగు చేసిన 250 మంది రైతులు మొక్కజొన్న పంట మీద కోస్తూ వుండగా యజమానికి చెందిన మనుష్యులు రైతులను నిరోధించారు.

గుంటూరుకు కృష్ణాజిల్లానుంచి బియ్యం

బందరు, ఆగస్టు 27 — గుంటూరులో బియ్యానికి ఎర్పడిన కొంత కరవుకు కృష్ణాజిల్లా నుంచి 30 టన్నుల మేలిరకం బియ్యం సరఫరా చేయడం జరిగింది.

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకాకు 3000 టన్నులు, గుడివాడ తాలూకాకు 2 టన్నులు, కైకలూరు తాలూకాకు 1 టన్నుల బియ్యం చొప్పున జరిగింది.

సిల్ సప్లయిస్ అధికారి ఆగస్టు 26వ తేదీన ఆయిల్ మిలునుంచి 37 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకొన్నట్టు కాలికట్ వార్త.

శ్రీ మురార్జితో బ్యాంకర్స్ ప్రతినిధి వర్గం చర్చలు

బొంబాయి, ఆగస్టు 27— ఇండియన్ బ్యాంకుల అసోసియేషన్ ప్రతినిధులతో ఉప ప్రధాని శ్రీ మొరార్జి దేశాయ్ నేటి సాయంత్రం ఇక్కడ దాదాపు గంటసేపు ఇష్టాగోష్ఠిగా సంప్రతింపులు జరిపారు.

బ్యాంకులపై ప్రభుత్వ యాజమాన్యం ఇతర సమస్యలను గురించి ఈ సమావేశంలో చర్చించినట్టు తెలుస్తున్నది.

ఈ సమస్యలపై బ్యాంకుల అసోసియేషన్ ప్రతినిధుల వాదనను తాము విన్నట్టు శ్రీ దేశాయ్ పత్రికలవారితో అన్నారు.

అసోసియేషన్ లోగడనుంచీ పెట్టిన మెమొరాండం సమర్పించింది. ఆ మెమొరాండం లోని విషయాలను నేడు వివరించినట్టు తెలుస్తున్నది.

బ్యాంకర్స్ ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు కె. ఎం. డి. థర్కర్, సి. హెచ్. భాభా వి. సి. వకీల్, ఎన్. ఎం. చోక్సి, పి. వి. గాంధి వున్నారు.

శ్రీనగర్‌కు సైన్యం రప్పింపు

మంగళవారం వరకు కర్ఫ్యూ పొడిగింపు

శ్రీనగర్, ఆగస్టు 27—శ్రీనగర్‌లో కొన్ని ప్రాంతాలలో నేటి సాయంత్రం చెలరేగిన అల్లర్లను అణచడానికి సైన్యాన్ని రప్పించారు.

నగరంలోని కొన్ని కల్లోలిత ప్రాంతాలను సైన్యానికి అప్పగించినట్టు అధికార ప్రతినిధి వెల్లడించారు.

కర్ఫ్యూను మంగళవారం ఉదయం వరకు పొడిగించినట్టు డిప్యూటీ కమిషనర్ ప్రకటించారు.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం మూడు లాగోక పాత్ర గ్రంథాలను, వాటికి సంబంధించిన డాక్యుమెంట్లను స్వాధీనం చేసికొన్నట్టు భోపాల్ వార్త.

అజరామరమైన త్యాగరాజు కృతులు

వాగ్గేయకారునికి ముఖ్యమంత్రి జోహార్లు: హైదరాబాద్‌లో ద్విశతజయంతి ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 27—

సముఖ వాగ్గేయకారుడు, గొప్ప భక్తుడు అయిన త్యాగరాజు ద్విశతజయంత్యుత్సవాలకు రవీంద్రభారతిలో నేటి సాయంత్రం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు

కేంద్ర సంగీత నాటక అకాడమీ, రాష్ట్ర సంగీత నాటక అకాడమీలు కలిసి సంయుక్తంగా త్యాగరాజ ద్విశత జయంత్యుత్సవాలను ఏర్పాటు చేశాయి. ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు జరుగుతాయి.

నేటి ప్రారంభోత్సవానికి వ్యవసాయ శాఖ ధ్యాలయం వైస్-ఛాన్సలర్ శ్రీ ఎ. పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు.

ఉత్సవాలను ప్రారంభించిన శ్రీ బ్రహ్మానందరెడ్డి "జ్యోతి" ని వెలిగించి, ప్రముఖ వాగ్గేయకారుడు త్యాగరాజు రచించిన కృతులు అజరామరమైనవని, ఆయన స్పృశించిన సంగీత మహాత్మ్యాన్ని చిరకాలం వర్ధిల్లగలదని త్యాగరాజుకు జోహార్లు అర్పించారు.

త్యాగరాజు యుగం కర్ణాటక సంగీతానికి స్వర్ణయుగమని. ఆయన విరాడంబరుడు. గొప్ప భక్తుడు అని. మానవసేవా తత్పరుడు అని. ఆయనకు వుండిన గొప్ప సంపద "రామభక్తి మహాత్మ్యాన్ని" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

శ్రీ పుల్లారెడ్డి అధ్యక్షోపన్యాసం ఇస్తూ, కర్ణాటక సంగీతంలో అనకీని పునరుద్ధరించడానికి హైదరాబాద్‌లో త్యాగరాజ సంగీతోత్సవాలను నిర్వహించాలని సూచించారు.

భారతీయ సంగీతం భక్తిరసప్రధానమైనదని. త్యాగరాజులో భక్తిరసప్రధానమైన సంగీతం పరాకాష్ఠ నందుకొని పరిఢవిల్లుతున్నదని వక్తలు పేర్కొన్నారు.

త్యాగరాజుకు సంగీతమే పరమావధి. అది అయిన గమ్యం. లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు.

త్యాగరాజు ఎంత గొప్ప సంగీత విద్వాంసుడంటే ఆయన సంగీతానికి చనిపోయిన మనిషి తిరిగి బ్రతికి వచ్చాడని అన్నారు. 200 రాగాలలో త్యాగరాజు తన కృతులను రచించాడని, భారతీయ సంగీతంలో ఇది రికార్డు అని ఆయన వివరించారు.

త్యాగరాజు జీవితంలోని ప్రధాన ఘట్టాలను గురించి ఆయన వివరించి చెప్పారు.

లలితకళల బోధకుడైన ముఖ్యమంత్రి ఈ ఉత్సవాలను ప్రారంభించడంవల్ల ఉత్సవాలకు మరింత ప్రతిష్ఠ, శోభ చేకూరాయని ఆయన చెప్పారు.

త్యాగరాజు తైలవర్ణ చిత్రాన్ని శ్రీ పుల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ చిత్రాన్ని శ్రీ వర్ల మాని మధుసూదనరావు చిత్రించారు.

త్యాగరాజు పోర్టోలో ఎగ్జిబిషన్‌ను కూడా శ్రీ పుల్లారెడ్డి ప్రారంభించారు.

వేదికను రమణీయంగా అలంకరించారు.

సంగీత నాటక అకాడమీకి చెందిన మాసపత్రిక "నాట్యకళ" ప్రత్యేక సంచికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

ఈ సంచికలో శ్రీ త్యాగరాజుకు సంబంధించిన అమూల్యమైన వ్యాసాలు, "ప్రహ్లాద భక్త విజయం" వున్నాయి.

అంతకు ముందు అకాడమీ అధ్యక్షుడు శ్రీ వనల సూర్యచంద్రరావు స్వాగత వచనాలు పలికారు.

అకాడమీ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. వి. సుబ్బారావు ఉత్సవాలను గురించి సంగ్రహంగా వివేదించారు. కార్యదర్శి శ్రీ ఎం. ఎన్. పద్మారావు వందన సమర్పణం చేశారు.

ఉత్సవం అనంతరం మద్రాసుకు చెందిన శ్రీ ఎమ్. ఎల్. వసంతకుమారి సంగీత కచ్చేరీ చేసింది. శ్రీ తిరువళ్ళూరు సుబ్రహ్మణ్యం వయొలిన్, శ్రీ టి. కృష్ణమూర్తిరావు మృదంగం, శ్రీ కె. ఎమ్. వైద్యానాథన్ మృదంగం వాయించారు.

తంతి, తపాలా సర్కిల్ యూనియన్‌ల సమన్వయ సంఘం సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 28 — తంతి, తపాలా సర్కిల్ యూనియన్‌ల సమన్వయ సంఘం సమావేశం 28 వ తేదీన ఇక్కడ జరిగింది. సెప్టెంబర్ 11 వ తేదీన ఒకరోజు లాంఛన సమ్మెను జరపాలని నిర్ణయం గైకొన్నందుకు జాతీయ ఫెడరేషన్ కార్యవర్గాన్ని సమావేశం అభినందించింది.

ఈ సమ్మెలో పాల్గొనవలసిందిగా రాష్ట్రంలోని తంతి తపాలా శాఖ ఉద్యోగులందరకు సమన్వయ సంఘం విజ్ఞప్తి చేసింది.

దక్షిణాఫ్రికాలోని యూదుల సహాయం

జెరూసలెమ్, ఆగస్టు 27—దక్షిణాఫ్రికాలోని 117 వేల యూదులు వర్ణవివక్ష యుద్ధంలో ఇజ్రాయేల్‌కు మూడు కోట్ల డాలర్ల సహాయం చేశారట.

న్యూయార్క్, ఆగస్టు 28— దాల్‌ఎస్ మాండెమ్ సింధుశాఖలో సౌకర్యాన స్వేచ్ఛకు భంగం లేకుండా సెమ్ దీని పాలనను చేపట్టవలసిందిగా ఐక్యరాజ్య సమితిని బ్రిటన్ కోరినట్టు సమితి కార్యదర్శి ఉథాంట్ తెలిపారు.

నరరూప రాక్షసులుగా మారిన రెడ్ గార్డ్స్

హాంకాంగ్, ఆగస్టు 27— కాంటన్ నగరంలో పరస్పరం సాయుధ సంఘర్షణలకు దిగిన రెడ్‌గార్డుల వర్గాలు రాక్షసులవలె వ్యవహరిస్తున్నట్టు అందు పత్రికలు నేడిక్కడ వెల్లడించాయి.

కాంటన్ నగరంలో ఇట్టి సంఘటనలు చెదురుమదురుగా జరిగినట్టు ప్రత్యక్ష సాక్షుల కథనం. ఒక సంఘటనలోని తహసంలకుగురియైనవ్యక్తులు వృతిపోలీసు పెద్ద పెట్రోల్ పీపాలలోవుంచి, నిండు కుంటలుగా పండించినట్టు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

ఒక సంఘర్షణ అనంతరం ప్రత్యర్థి వర్గానికి చెందిన సభ్య సమస్కులైన వారిని ఒక వర్గంవారు పట్టుకొని, పరిపీడితులు చిత్రహింసలపాలుచేసి, హత్య చేసి, పెద్ద పాత్రలో వేసి వండారని ఒక రాకి చెప్పినట్టు మితవాద పత్రిక సింగపూర్ వెల్లడించింది.

వండిలాది "నీరులు" ఆ పాత్రలుపట్టు చేరి ఆ మాంసాన్ని తిని, తమ విజయోత్సవాన్ని జరుపుకొన్నారు.

కడపిన వారం కాంటన్‌లో జరిగిన సంఘర్షణలలో వెయ్యిమంది మరణించినట్టు తెలుస్తున్నది.

చైనా అంతర్యుద్ధ పరిస్థితి:

వాంపోవా స్థావరంపై మావో వ్యతిరేకుల దాడి

సాయుధమైన పెక్కు నౌకల విధ్వంసం

పీకింగ్ సూచనపై కాంటన్‌కు అదనపు బలాలరాక

హాంకాంగ్, ఆగస్టు 28—

కాంటన్‌లోని మావో వ్యతిరేక శక్తులు శనివారం నాడు వాంపోవా నౌకా స్థావరంపై దాడి చేసి సాయుధమైన పెక్కు నౌకలను విధ్వంసం చేసినట్టు నేడు స్థానిక పత్రికలు వెల్లడించాయి.

మితవాద పత్రిక "హాంగ్‌కాంగ్ టైమ్స్", "కాంగ్‌షెంగ్ హాంకాంగ్ చేరిన వైనియుల ద్వారా ఈ విషయం పిల్లలైనట్టు తెలియజేశాయి. ఆ పత్రికలు ఇంకా ఇలా పేర్కొన్నాయి.

శనివారం సాయంత్రం నౌకా స్థావరంపై సుమంచి భారీ శతఘ్నులతోపులు విపిసినట్టాయి. ఆ సమయంలోనే మావో వ్యతిరేకులు నౌకా స్థావరంపై దాడిచేశారు. అరోజు సాయంత్రం అయిదుగంటల నుంచి మరునాటి ఉదయం అయిదు గంటల వరకు పోరాటం జరిగింది. నౌకాస్థావరంనుంచి పెద్ద పెద్ద స్ఫోటనాల ధ్వనులు వినవచ్చాయి. దైనైపైట్ (పేలుడుల ద్వారా పెక్కు సాయుధమైన నౌకలు ధ్వంసీకరణం చేయబడ్డాయి.

మావో వ్యతిరేక బలాలు వాంపోవానౌకా స్థావరంపై దాడిచేసినట్టు కాంటన్ రేడియో ప్రకటించింది.

(మిగతా 4 వ పేజీలో)

భారత దౌత్య ఉద్యోగులపై అఘాయిత్యం

పాకిస్తాన్‌లో జరిగిన సంఘటనల వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 27— ఇటీవల పాకిస్తాన్ నుంచి బహిష్కరింపబడిన ముగ్గురు భారతీయ హైకమిషన్ ఉద్యోగులు 22వ తేదీన కొందరు కొట్టారని, ఆ తరువాత ఆ ముగ్గురిని పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్ళారని నేడిక్కడ తెలియవచ్చింది.

పోలీసు స్టేషన్‌లో వారిని సోదా చేశారు. అయితే ఆరోపణ ఎట్టివ్రాలు బయటపడలేదు.

పోలీసు స్టేషన్ వద్ద వారిని, మరొక ఇద్దరితో కలిపి పోలీసులు ఫొటో తీసారు. అప్పుడు పోలీసు స్టేషన్ వద్ద ఉన్నత పోలీసు అధికారి ఉన్నారు.

ముందుగా ఏర్పాటు చేసుకొన్న పథకం ప్రకారం పాకిస్తానీ అధికారులు వ్యవహరించినట్టు కన్పించింది.

ప్రధానికి షేక్ అబ్దుల్లా టెలిగ్రాం

న్యూఢిల్లీ, ఆగస్టు 27 — తనకు స్వస్థత చేకూరినప్పటికి నెల రోజులనుంచి ఢిల్లీలోని అఖిలభారత వైద్యశాస్త్ర సంస్థలోనే తనను వుంచినట్టు షేక్ అబ్దుల్లా కొద్దివారాలలో వున్న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి టెలిగ్రాంద్వారా తెలిపారు.

ప్రభుత్వమాయ ఏర్పాట్లు చేయలేదని ఆయన ఫిర్యాదు చేశారు.

పాకిస్తాన్ - నేపాల్ వ్యాపారం

ఖట్మండూ, ఆగస్టు 27— 1962 నుంచి ఇప్పటి వరకు పాకిస్తాన్ నేపాల్ దేశాల మధ్య రు 11 లక్షల వ్యాపారం జరిగింది. పాకిస్తాన్ నుంచి నేపాల్ తొమ్మిది లక్షల రూపాయల పరికరాలను తెప్పించుకొన్నది. నేపాల్ నుంచి రెండు లక్షల సరుకులు పాకిస్తాన్‌కు ఎగుమతి అయినవి.

అగస్టు 25 వ తేదీ రాత్రి దేవూరు సమీపాన సముద్రంలో ఒక చేపల పడవ బోల్తా పడి ఒకరు నీట మునిగి పోయినట్టు కాలికట్‌లో అధికారవర్గాలు తెలియజేశాయి.

పరిషత్, సమితి రోడ్లు రహదార్ల శాఖకు మార్పు

రాష్ట్ర మంత్రి జె. వి. నరసింగరావు వెల్లడి

(ఆంధ్రజ్యోతి విలేకరి)

విజయవాడ, ఆగస్టు 27—జిల్లా పరిషత్, సమితుల ఆధీనంలోవున్న రోడ్లను హైవేస్ శాఖకు అప్పగించేయాలనే ప్రతిపాదనను తాము ఆమోదిస్తున్నామని రాష్ట్ర రహదార్లశాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేడు ఇక్కడ తెలియజేశారు.

రోడ్ల మరమ్మతులు ఒక శాఖ యాజమాన్యాన జరగడంవల్ల పర్యవసానాలు చేకూరగలవని మంత్రి అన్నారు.

విజయవాడ లోకసభ నియోజకవర్గంలో రహదార్ల అభివృద్ధికోసం కేంద్ర మంత్రి డాక్టర్ రావు రాష్ట్రమంత్రితో సమావేశాలు జరిపారు.

మంత్రుల దర్బారు సమయంలో శాసన సభ్యులు డాక్టర్ టి. ఎ. ఎస్. చలపతిరావు, కె. మోలు వెంకటరావు, అడుసుమిల్లి సూర్యనారాయణ ప్రభృతి ముసునూరి కన్నూరి, ఎరిక్షన్ అధ్యక్షులు ఏన్నమనేని కోటేశ్వరరావు, రహదార్ల శాఖ ఇంజనీరులు వున్నారు.

విజయవాడ-నూజివీడు, విజయవాడ-నిన్నన్నపేట, నూజివీడు-తిరువూరు రోడ్ల విషయం సమావేశంలో చర్చించి, కొన్ని రోడ్లకు ఎస్టిమేట్లు తయారుచేయవలసినదిగా ఇంజనీర్లను కోరారు.

ఇటీవల ప్రమాదానికి గురియైన ఇంద్రకీలాద్రి సొరంగం మరమ్మతులు కడయమై మంత్రులు చర్చలు జరిపారు.

నాల్గుకోట్లవ్యయంతో మార్షలింగ్‌యార్డ్

విజయవాడలో ఏర్పాటు

విజయవాడ, ఆగస్టు 27— నాలుగుకోట్ల రూపాయల వ్యయంతో విజయవాడ రైల్వే మార్షలింగ్ యార్డు విస్తరణ జరిగవచ్చునని తెలుస్తున్నది.

కొత్తగా రు. జాదేవల్లి ప్రాంతంలో ఇందుకు తగిన స్థలసేకరణ జరగవచ్చునని తెలుస్తున్నది.

మార్షలింగ్ యార్డుకు, పాల ఫ్యాక్టరీకి మధ్యలో ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరగవచ్చునట.

కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ డి. ఎస్. చోప్రా, విజయవాడ డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ ఆర్. శ్రీనివాసన్ ప్రభృతులు స్థలసేకరణకు సంబంధించిన విషయాలు చర్చించడంతోపాటు, ఆ ప్రాంతాన్ని కూడా చూశారు.

సోవియెట్ యుద్ధ విమానాల స్వీడన్ ప్రయాణం

సుహృద్భావ పర్యటనకు

మాస్కో, ఆగస్టు 28— సోవియెట్ యూనియన్‌కు చెందిన ఎనిమిగ్ జి 21 యుద్ధ విమానాలు విన్న స్వీడన్‌కు సుహృద్భావ పర్యటన నిమిత్తం వెళ్ళాయి.

సోవియెట్ యూనియన్‌కు చెందిన వైమానిక విమానాలు ఈ రంగా సుహృద్భావ పర్యటనకు వెళ్ళడం ఇదే ప్రథమం

సోవియెట్ యుద్ధ విమానాలు స్వీడన్‌లో వాలగు లేదా అయిదు రోజులపాటు వుంటాయి.

స్వీడన్‌కు చెందిన వైమానిక విమానాలు కూడా వచ్చే సంవత్సరంలో సోవియెట్ యూనియన్‌ను సందర్శించగలవని తెలుస్తున్నది.

హైదరాబాద్‌లో ఆహార పదార్థాల కల్తీ

హైదరాబాద్, ఆగస్టు 27— హైదరాబాద్ నగరంలో ఆహార పదార్థాల మచ్చులనుమనిసిపల్ అధికారులు చేకరించి పరీక్షించి చూడగా వాటిలో 45 శాతం ఆహార పదార్థాలు కల్తీవి అయినట్టు తేలినదని ఎదనీ నిర్మాణ చేయనున్న మేయర్ శ్రీ అక్బర్ అలీఖాన్ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

లేబరేటరీ పరికరాలు తగినన్ని లేనందున ఆహార పదార్థాల కల్తీకి వ్యతిరేకంగా దర్యాప్తు గైకొనడానికి వీలులేకపోతున్నదని ఆయన చెప్పారు. విదేశీ మారక ద్రవ్యాభావంవల్ల లేబరేటరీలను విస్తరించడానికి అవకాశం లేకపోతున్నదన్నారు.

మూసీనదీపై నిర్మాణాన కార్పొరేషన్‌కు బృహత్తర సమస్యగా తయారయినదని. ప్రస్తుతం వున్న పథకా లన్నింటిని అమలుచేసినప్పటికీ నగరంలో వున్న లక్ష ఇరవై వేలమంది ముసీకీనాదీల వాసులలోను కొద్దిమందికి మాత్రమే మంచినీటి సౌకర్యాలు కల్పించడం సాధ్యంకాగలదని. ఇంకా చాలా మురికివాడలు మిగిలిపోగలవని ఆయన అన్నారు.

సాధారణ భీమా, బ్యాంకుల జాతీయకరణ

రాజస్థాన్ కాంగ్రెసు కార్యవర్గం అభ్యర్థన

జైపూర్ ఆగస్టు 28—

బ్యాంకులను, సాధారణ భీమా కాంగ్రెస్ జాతీయం చేయాలని రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఒక తీర్మానంలో కోరింది.

ఆహారోత్పత్తిని పెంచుటకై భూములను ఇవ్వడంలో భూములు లేని రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా ఈ తీర్మానంలో అభ్యర్థించబడింది.

రైతులు నుంచి నిర్బంధంగా ధాన్యాన్ని సేకరించేబదులు ప్రభుత్వం సాధారణ మార్కెట్‌లోనే ధాన్యాన్ని కొనాలని. రైతులుకుబదులు వ్యాపారస్తుల నుంచి నిర్బంధంగా ధాన్యాన్ని సేకరించాలని రాజస్థాన్ కాంగ్రెసు సూచించింది.

వ్యవసాయదారులకు వరవడి సౌకర్యాలను ఉదారంగా కల్పించాలని, వ్యవసాయ సమస్యలపై అధికంగా విద్యుత్శక్తిని ఇవ్వాలని కూడా రాజస్థాన్ కాంగ్రెసు కార్యవర్గం సూచించింది.

శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ప్రసంగం

కాంగ్రెసును ఏ ఇతర పార్టీకాని లేక పార్టీల కూటమిగాని ఓడించలేదని కాంగ్రెస్ వాదులే కాంగ్రెస్ ఓటమిని తెప్పించారని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా పేర్కొన్నారు.

రాజస్థాన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో చర్చకు వచ్చిన తీర్మానాలపై ప్రసంగిస్తూ, కాంగ్రెసు సంస్థను పునరుజ్జీవింప చేయుటకు మంచి శక్తులను, భూస్వామిక, పెట్టుబడిదారీ వర్గాలను ఎదుర్కొనాలని శ్రీ సుఖాడియా అన్నారు.

తమ ధనబలంవల్ల పారిశ్రామిక రంగంపై పట్టుకలిగివి కల్గి వున్నట్టు రాజకీయాల మీద కూడా కొందరు ఏకత్రాన్ని చెలాయించదలుస్తున్నారని రాజస్థాన్ ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం గుత్త యాజమాన్యాల అదుపు చేయ పూనుకుంటున్నందుకు రాజస్థాన్ ముఖ్యమంత్రి తన హర్షాన్ని వ్యక్తం చేశారు.

గత ఇరువది సంవత్సరాలలో రాజస్థాన్‌లో చాల అభివృద్ధిని సాధించామని కాంగ్రెసు అధికారంలో వుండబట్టే ఈ అభివృద్ధి సాధ్యమైందని ఆయన అన్నారు.

బందరు రేవు అభివృద్ధికి చర్యలు

రాష్ట్రమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు వివరణ

(ఆంధ్రజ్యోతి విలేకరి) బందరు, ఆగస్టు 27—

రేవుల అభివృద్ధి విషయాలు నివేదిక అందగానే బందరు రేవును ఆలించిన మేరకు అభివృద్ధిపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా వున్నట్టు, బందరు రేవు ద్వారా విదేశాలకు ఎగుమతి, దిగుమతులు యథాప్రకారం కొనసాగనున్నట్టు రాష్ట్రరహదారుల శాఖ చిన్న రేవుల అభివృద్ధి శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఇక్కడ వెల్లడించారు.

నేటి సాయంత్రం కృష్ణా జిల్లా వాణిజ్య మండలి సమావేశంలో మంత్రి శ్రీ నరసింగరావు పాల్గొని పై విధంగా చెప్పారు. సభకు జిల్లా వాణిజ్య మండలి ప్రెసిడెంటు శ్రీ ముసునూరి జగన్నాథరావు అధ్యక్షత వహించి. మంత్రికి వినతిపత్రం సమర్పించారు.

బందరు రేవు పరిసర ప్రాంతాలకు నదిలోతుగా వున్నదని, భారీ ఓడలో విదేశ వ్యాపారం కూడా విరివిగా సాగినదని కాకి రాయి ఎగుమతి ఈ రేవు నుంచి జరిగినంతగా దేశంలో ఏ రేవు నుంచి కూడా జరగలేదని. బందరు రేవు వాస్తు పరకు రైల్వే లైను, రోడ్డు, కాలువ మున్నగు రవాణా సౌకర్యాలు, గిడంగుల ఇండక్షంవల్ల రేవు వ్యాపారానికి అన్ని విధాల తగినదని. నేటి శ్రేయింగ కార్పొరేషన్ వారు కాకినాడ ఎగుమతులపై గుత్తాధికారం తీసుకున్నప్పటి నుంచి వారి పాక్షిక పైఖరివలన, రైల్వేలైను గ్రాడ్ గేజిగా మారినందువలన అనేక అభివృద్ధులకు బందరు రేవు గురియైనదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరియైన శ్రద్ధ తీసుకొనక పోవడంవల్ల రేవు ముఖ ద్వారం పూర్తిగా మెట్టవేసి ఒక అడుగు లోతుకూడా లేని సందర్భాలు సంభవించడం వలన ఎడతలు అన్ని వేళలా ఎగుమతులకు సముద్రంలోకి వెళ్ళడానికి అవకాశం లేక పోతున్నదని పడవలు మునిగిపోవడం కూడా జరిగినదని. పొరుగు ఆంధ్రోళవల్ల రేవు అభివృద్ధికి ఓడులను కేటాయించడం జరిగినదని. కాని కేంద్రంలో ఎలుకుబడి లేనందున బందరు రేవు ఆశించినంత అభివృద్ధి పొందలేదని. ఈ పరిస్థితులలో ఎగుమతులు అవశ్యమైనందుకు ఏమో సాకులు చెప్పి మెటల్స్ అండ్ మినరల్స్ ట్రేడింగ్ కార్పొరేషన్‌వారు స్వీకరించుటకు బందరు రేవు నకు తరలించుట మానివేశారని ఈ విషయ పరిస్థితులలో బందరు రేవును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధిపరచుటకు పూనుకొని సత్వర చర్యలు గైకొనాలని వినతిపత్రంలో మంత్రి శ్రీ నరసింగరావును కృష్ణాజిల్లా వాణిజ్య మండలి కోరినది.

మంత్రి సమాధానం

అందుపై మంత్రి శ్రీ జె. వి. నరసింగరావుసమాధానమిస్తూ, బందరు ఇప్పటివరకు అభివృద్ధి చెందనందుకు ఆయన తన ఓదార్పు వెల్లడించాడు. బందరు పట్టణం పారిశ్రామికంగా అభివృద్ధి చెందితేతప్ప భవిష్యత్తు లేదని, అందుకు పౌరులందరు దీక్ష వహించాలని, మీ కృషికి ప్రభుత్వ సహాయం లభించగలదని ఆయన అన్నారు.

బందరు రేవు అభివృద్ధిపై ప్రసంగిస్తూ ఆయన ఇలా అన్నారు:

పూనా ఎలోరా సందర్శనలో బందరు రేవు సమీక్ష విరామంలో జరిగిన పరిశోధన పూర్తయినదని, ఈ రేవును మన రుద్రపరించుటకు 50 - 60 లక్షలతో ఒక మాస్టరు ప్లాను రూపొందించబడినదని, అయిదు లక్షల టన్నుల వరకు ఎగుమతి, దిగుమతులు అవకాశం కల్పించుకొనాలని ఈ రేవు అభివృద్ధికి కాండ్లంపం, ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం పాతరేవు నాలుగు మైళ్ళ దూరంనుంచి పైదకు జరపడం, రేవు ఎడు పెంచడం లాంటి అత్యవసర పనులు ముందు చేపట్టాలని ఆయన పేర్కొంటూ ఈ కార్యక్రమాల నిర్వహణకు అధికారులతో సమావేశాలు జరిగినట్లు ఆయన చెప్పారు.

రాష్ట్రంలోని చిన్న రేవులను అభివృద్ధి పరచి పరిశీల మారక ద్రవ్యం అమితంగా పొందాలని మనం కాంక్షిస్తూ ముందుకు పోతుంటే. అభివృద్ధి మనకు అందకుండా పోతున్నదని ఆయన చమత్కరించారు. ఏ

దక్షిణ వియత్నాంలో పలుచోట్ల వియత్కాంగ్ శతఘ్ని దాడులు

-500 మంది మృతి, 2 విమానాల నష్టం

సైగాన్, ఆగస్టు 28 —

వియత్కాంగ్ గెరిల్లాలు దక్షిణ వియత్నాంలో నిన్న ఏడు చోట్ల శతఘ్ని దాడులను ప్రారంభించి 500 మందిని చంపారు, పలువురిని గాయపరిచారు.

ఉత్తర వియత్నాంలోని క్వాంగ్‌నిక్, ఎన్‌హై రాష్ట్రాలపై రెండు అమెరికా విమానాలు కూల్చబడినవి.

వియత్‌కాంగ్‌లు దక్షిణ వియత్నాంలో అంతటా తీవ్రంగా విజృంభించారు.

వియత్కాంగ్‌ల పేరుగాంచి దాడులకు గురై 48 మంది చనిపోయారు, 141 మంది గాయపడినారు, 80 శాతం పేలు యత్కాంగ్‌లు పేరంగి పెరిగిన కాల్చారు.

మరొక అడు దాడులలో ఒక అమెరికన్ చనిపోగా 18 మంది గాయపడ్డారు.

హ్యూకు దక్షిణంగా గల హోయిఅన్‌పై కూడా వియత్‌కాంగ్ సైనికులు దాడి చేశారు. ఒక అమెరికన్ చనిపోగా ఎనిమిదుగురు మంది గాయపడ్డారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా విమానాల దాడులు నిన్న యథా ప్రకారం కొనసాగాయి.

మార్బుల్ మౌంటెన్ స్థావరంపై దాడి

దానాంగ్‌కు దక్షిణంగా గల హెలికాప్టర్లు దిగే మార్బుల్ మౌంటెన్ స్థావరంపై వియత్‌కాంగ్‌లు 140 ఎం. ఎం. రాకెట్లను ప్రేల్చారు. వల్లుడు అమెరికా నౌకా దళ సైనికులు చనిపోగా 80 మంది గాయపడ్డారు. రెండు హెలికాప్టర్లు పూర్తిగా ధ్వంసమైనాయి. రు చెడిపోయాయి. రాకెట్ల దాడివల్ల దాదా ఇండ్లకు నష్టం కల్గింది.

వచ్చేనెలలో జరిగే అధ్యక్ష ఎన్నికలకు అంతరాయాన్ని కల్గించడానికి వియత్‌కాంగ్‌లు దాడులను ఉధృతం చేస్తున్నారు.

హోయిఅన్‌పై వియత్కాంగ్‌లు జరిపిన దాడిలో అమెరికన్ మరణించగా మరొకరు గాయపడగా మరొకరు జరిగింది.

హనోయ్ విమానాలకు చైనాలో స్థావరాలు

వాషింగ్టన్, ఆగస్టు 28— ఉత్తరవియత్నాం మిగ్ విమానాలకు చైనాలో స్థావరాలున్నాయని. అక్కడినుంచి అవి ఎగిరివస్తున్నాయని నిశ్చయించవలసి వస్తున్నదని అమెరికా దూరప్రాచ్య వ్యవహారాలమంత్రి విలియం బండీ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఉత్తర యత్నాం విమానాశ్రయాలలో 20 మిగ్ విమానాలు ఎగిరేస్తున్నాయి. హనోయ్‌కు దగ్గర మిగ్ విమానాలు 75 చైనా సరిహద్దులవరకు ఉత్తరవియత్నాంపై అమెరికా విమానాల దాడులను విస్తరించడంవల్ల కలిగే ప్రమాదం ఏమీ లేదని పరియం బుండి అభిప్రాయం వెలిబుచ్చారు. సైగాన్‌లోని అమెరికా విమానదళ ప్రతినిధి ఉత్తర వియత్నాం మిగ్ విమానాలు చైనాలో స్థావరాలున్నాయని నిశ్చయించడానికి ఏలులేదన్నారు.

రెండు విమానాల కూల్చివేత

వాంకాంగ్, ఆగస్టు 28— ఉత్తరవియత్నాంపై నిన్న అమెరికా విమానాలు జరిపిన దాడులలో క్వాంగ్‌నిన్ ఎన్‌హై రాష్ట్రాలపై రెండు విమానాలు కూలబడినవి. ఒక అమెరికా పైలెట్‌ను కూడా పట్టుకున్నారు.

రాష్ట్రంలోకి దాడి అగడిపాటు పంపారు.

ఒరిస్సాలో వ్యవసాయాభివృద్ధికి అదనపు ఎరువులను ప్రవేశపెట్టడానికై భూమి లేనివారికి కౌలుకు తీసుకునేవారికి ఇబ్బందులు కలగకుండా సహాయం చేయడానికి విధంగా తగు చర్యలు గైకొనడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినట్టు భువనేశ్వరి వార్త.



అధిక ధరలకు నిరసనగా ఆదివారంనాడు విజయవాడలో రెవు కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగిన ఊరేగింపు

యు. పి. లో అధిక వర్షాలు, నదుల పొంగు

ఆస్తుల నష్టం, 24మంది మృతి

లక్నో, ఆగస్టు 28 — యు. పి. లో ఇటీవల కురిసిన అధిక వర్షాలు, వాటి ప్రధాన నదులు గంగా, యమునా, మాగ్రా, గండక్‌లు పొంగడంవల్ల వరదలవచ్చి పీతు నిలిచి వన్నెండు జిల్లాలలో దాదాపు ఇరువదివాట్లు మంది మరణించారు.

యమునానది వరదలవల్ల మథుర జిల్లాలో పీతుగుడు చనిపోయారు, 26 వత్తులు కూడ వరద పాలయినాయి, ఈ జిల్లాలో అయిదు వందల పీతది అరు గ్రామాలు జలమయమైనాయి. మథుర జిల్లాలో పన్నెండువేల ఇండ్లు కూలిపోయాయి. దాదాపు మూడు లక్షల జనాభా వరదలవల్ల ఇబ్బందులకు గురియవుతున్నది.

గత డెబ్బది రెండు గంటల మంచి కురుస్తున్న భారీ వర్షాల వల్ల కుమాన్ ఉత్తరఖండ్ పర్వత ప్రాంతాలలో పెక్కు చోట్ల కొండ చరియలు కూలిపోయి రైలు రోడ్డు మార్గాలకు గండ్లు ఏర్పడినవి.

అల్మోరా, కర్ణాడకు, రాణిఖేత్, కర్ణాణ రోడ్లపై కొండ చరియలు కూలిపడడం వల్ల అల్మోరా రాణిఖేత్ స్వతంత్రజిల్లాలకు ముగాకా దేశంలో భూ సంబంధాలు లేకుండా పోయాయి. ఈ ప్రాంతంలో రోడ్లపై దాదాపు రెండు వందల బస్సులు తప్పుపడి పోయాయి. అల్మోరా ఏకోరగడ్ రోడ్డు కూడా చెడిపోయింది. అల్మోరాలో ఇతర ప్రాంతాలకు టెలికమ్యూనికేషన్స్ సంబంధాలు కూడా దెబ్బతిన్నాయి

నెహ్రూ జూలాజికల్ పార్కు

రాష్ట్రపతి సందర్శన

హైదరాబాద్, ఆగస్టు 28— ఇక్కడకు ఎనిమిది మైళ్ళ దూరంలోవున్న నెహ్రూ జూలాజికల్ పార్కులో రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నేటి ఉదయం ఒక అరగంట మోక్కన్ను నాటారు.

మూడువందల ఎకరాల విస్తీర్ణంగల ఈ పార్కులో కొంతసేపు సంచరించిన పిదప రాష్ట్రపతి నగరానికి తిరిగివచ్చారు.

రాష్ట్రపతితో కొత్త నిజాం సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 28— కొత్త నిజాం మీర్ బర్కత్ అలీఖాన్, ఆయన పట్టమహిషి నేటి ఉదయం రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్‌ను కలుసుకున్నారు

రాష్ట్రపతితో వారు అరగంటపాటు సంభాషించారు.

రెండు విమానాల కూల్చివేత

వాంకాంగ్, ఆగస్టు 28— ఉత్తరవియత్నాంపై నిన్న అమెరికా విమానాలు జరిపిన దాడులలో క్వాంగ్‌నిన్ ఎన్‌హై రాష్ట్రాలపై రెండు విమానాలు కూలబడినవి. ఒక అమెరికా పైలెట్‌ను కూడా పట్టుకున్నారు.

వాషింగ్టన్‌లో ఇజాయెల్ రాయబారి

న్యూయార్క్, ఆగస్టు 28— ఇజాయెల్ సైనిక సహాయదికారి ఇట్జాక్ రాబిన్ వాషింగ్టన్‌లో ఇజాయెల్ రాయబారిగా నియమించబడినారని తెలుస్తున్నది. ఇప్పుడు వాషింగ్టన్‌లోని ఇజాయెల్ రాయబారి త్వరలో పదవీ విరమణ చేయనున్నారు.



బీహార్ మంత్రివర్గం భవిష్యత్తు

(1 వ పేజీ తరువాయి)

శ్రీ పి. ఎస్. డూ సంయుక్తదళ్‌లో కలుస్తారా అన్న ప్రశ్నకు ఆయన ఎట్టి సమాధానం చెప్పలేదు. అయితే ఆయన అభిప్రాయాలు తమకు ఉన్నట్టు శ్రీ విస్సా చెప్పారు.

బీహార్ అయిదాయగుడు కూడ సత్యుడు శ్రీ మండల్ పినుక ఉండవచ్చు; వారు కూడ రేపటికి తిరిగివస్తారని శ్రీ విస్సా అన్నారు.

పరిశీలకుల అభిప్రాయం

బీహారు ఆరోగ్య మంత్రి పదవి నుంచి తొలగించబడిన శ్రీ బిందేశ్వరీ ప్రసాద్ మండల్ దళ్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి అన్నిన్న ప్రయత్నం చేస్తే ప్రభుత్వం మీద ఎటి పరిణామాన్ని కలగజేయలేదని ఇక్కడి పరిశీలకులు అంటున్నారు.

సంయుక్తదళ్ నాయకుల సంయుక్త ప్రకటన

బీహార్ సంయుక్త విధాయక్‌దళ్ నుంచి 32 మంది శాసనసభ్యులు విడిపోయినట్టు శాసనసభా కాంగ్రెసు పార్టీ చీఫ్‌విప్ చేసిన ప్రకటన "వాస్తవానికి ఎంతో దూరమైనదిగా" అని సంయుక్త విధాయక్ దళ్ నాయకులు నిన్న ఇక్కడ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో స్పష్టంచేశారు అది ఒక స్టంట్ అని వారు అభివర్ణించారు.

గవర్నర్‌కు బి. పి. మండల్ విజ్ఞప్తి

తన నాయకత్వాన ఏర్పడిన కాంగ్రెసు-శోషిత్‌దళ్ మిశ్రమ ఎకానికి బీహారు అసెంబ్లీలో పూర్తి మెజారిటీ ఉన్నదనే అందుచేత ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి తన మ అహ్వానించాలని బీహారు గవర్నర్‌కు కాసు బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తిచేసినట్టు మాజీ ఆరోగ్య మంత్రి శ్రీ బిందేశ్వరీ ప్రసాద్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఆదివారం సర్దార్ హరిహరసింగ్ నాయకత్వాన 15మంది ఇండిపెండెంటు సభ్యులతో కూడిన సంయుక్త స్వతంత్రదళ్ సహకారం కోసం తాను వర్తులు జరుపుతున్నట్టు శ్రీ మండల్ తెలియజేశారు.

'శోషిత్‌దళ్' కన్వీనర్ జగదేవ్‌ప్రసాద్ ఆశాభావం

సంయుక్త సోషలిస్టుదళ్ ప్రభుత్వం పడిపోవడం తప్పనిసరి కొత్తగా ఏర్పడిన "శోషిత్‌దళ్" కన్వీనర్ శ్రీ జగదేవ్‌ప్రసాద్ నిన్న ఇక్కడ అన్నారు.

"రేపు మెజారిటీయం అవుతుందని ఎంత నిస్సందేహంగా చెప్పవచ్చో దళ్ ప్రభుత్వం పడిపోతుందని అంత నిస్సందేహంగా చెప్పవచ్చునని ఆయన అన్నారు.

ఎస్. ఎం. జోషి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 28— బీహారు మంత్రివర్గం నుంచి రాజీనామాచేసి "శోషిత్‌దళ్" అనే పేరిట కొత్త పార్టీని స్థాపించిన శ్రీ బిందేశ్వరీప్రసాద్ మండల్ సంయుక్త విధాయక్‌దళ్ ప్రభుత్వాన్ని ఎంత మాత్రం పడగొట్టలేరని సంయుక్త సోషలిస్టు పార్టీ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. జోషి నేడిక్కడ అన్నారు

శ్రీ మండల్ నిచ్చిన్నకర పాత్రను అవలంబిస్తున్నారు శ్రీ జోషి ఆక్షేపించారు. అంతేగాక కాంగ్రెసు లోని అవినీతి వర్గాన్ని పదవికి తీసివేయడంలో శ్రీ మండల్ అవరోధం కల్గించుతున్నట్టు ఆయన అన్నారు.

మాజీ కాంగ్రెసు మంత్రులు మీద వచ్చిన అవినీతి అభియోగాల మీద దర్యాప్తు జరిపించే కార్యక్రమాన్ని కొనసాగించవలసిందిగా ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. వారు మాజీ మంత్రులైనా, అధికారులైనా తప్పుచేసిన వారందరి మీద కేసులు నడపాలని శ్రీ జోషి అన్నారు.

రాష్ట్రపతి పాలను, తదితర చోట్ల జరిగిన అల్లర్లలో బీహారు కాంగ్రెసు వారి ప్రమేయం వున్నట్టు బీహారు ముఖ్యమంత్రి తనకు తెలియజేసినట్టు జోషి చెప్పారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ పర్గాల వైఖరి

పాట్నా, ఆగస్టు 28— కొత్తగా ఏర్పాటయిన కోషిత్ దళ్ తమకు 32 మంది సభ్యుల సంఖ్యాబలం వుందని చెప్పడం అబద్ధమని ఇదే కనుక నిజమయితే వారి పార్టీకు ప్రకటించాలని సంయుక్త సోషలిస్టుపార్టీ వర్గాలవారు నిన్న ఇక్కడ అన్నారు.

ఇదిలా వుండగా కోషిత్‌దళ్ సభ్యులు 32 మంది కన్న, 35 కు పెరిగిందని కోషిత్ దళ్ నాయకుడు శ్రీ జగదేవ్ ప్రసాద్ ప్రకటించారు.

జనరల్ ఎన్నికలకుముందు శ్రీ మండల్‌ను పార్టీలు బహిష్కరించాలని వీ వా ప్ర చేసిన కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ ఇప్పుడు కోషిత్‌దళ్ కాంగ్రెసు-ముఖ్యమ సంయుక్తకు శ్రీ మండల్ నాయకత్వం వహించడానికి అంగీకరించనందుకే కాంగ్రెసు ఎంత పీడ స్థితికైనా సరే దిగజారగలదని తేటతెల్లమవుతున్నదని స్థానిక సంస్థల వ్యవహారాల మంత్రి శ్రీ బోలా నసాదీసింగ్ (సంయుక్త సోషలిస్టు పార్టీ) అన్నారు.

యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని పతనం చేయగలమని కోషిత్‌దళ్-కాంగ్రెసు సంయుక్త చెప్పుకోవడం వల్ల ఒరిగేదేమీ లేదని అది భ్రమ, ఉత్తిత్తిదే" అని ఆయన స్పష్టం చేశారు.

"వీరు మా మంత్రి వర్గాన్ని కూలగొట్టగలరు కూలద్రోయగలమని కోషిత్‌దళ్ కాంగ్రెసు సంయుక్త చెబుతున్న మాటలు చూచి నా నేమీ ఆందోళన చెందడం లేదని శ్రీ కపిందేవ్‌సింగ్ (ఎస్. ఎస్. పి.) అన్నారు.

బీహార్ పరిణామాలు

శ్రీ కామరాజ్ మౌనం

న్యూఢిల్లీ, ఆగస్టు 28— బీహార్ పరిణామాలపై వ్యాఖ్యానించడానికి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ నిరాకరించారు.

"శోషిత్ దళ్"తో కలసి మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు బీహార్ కాంగ్రెసు లెజిస్లేచరీపార్టీ వ్యక్తపరచిన సంసిద్ధతను గురించి అయనను ప్రశ్నించగా, ఆ విషయం తనకు తెలియదని అన్నారు.

శ్రీ మండల్ ముఖ్యమంత్రిగా మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెసు అంగీకారం అనుమతించగలదా అని ప్రశ్నించగా బీహార్ పరిణామాలపై పూర్తి సమాచారం అందకపూర్వం తాను ఎట్టి వ్యాఖ్య చేయజాలనని అన్నారు.

శ్రీనగర్ అల్లర్ల పరిస్థితి

పోలీసుల లాఠీ చార్జిలో గాయపడిన పండిట్ యువకుని మృతి

శ్రీనగర్, ఆగస్టు 28— గత శుక్రవారంనాడు పోలీసుల లాఠీచార్జిలో తీవ్రంగా గాయపడిన 17— ఏండ్ల పండిట్ యువకుడు నిన్న ఒక ఎయిర్‌పోర్టులో మరణించాడు.

నిన్న ఉదయం జరిగిన సంఘటనలో గాయపడిన శ్రీ బదామీ అనే మరొక వ్యక్తి కూడా నిన్న మధ్యాహ్నం మరణించినట్టు హిందూకార్యాచరణసమితి ప్రతినిధి ఒకరు చెప్పారు.

అయితే గాయాలవల్ల శ్రీ బదామీ మరణించాడన్న వార్తను అధికార ప్రతినిధి ఒకరు తరువాత ఖండించారు. స్వాధీనమైన కారణాలవల్ల శ్రీ బదామీ మరణించాడని, అంతేకాని గాయాలవల్ల మరణించలేదని ఆయన పేర్కొన్నారు.

అల్లర్లలో గాయపడిన తొమ్మిది మందికి ప్రమాదస్థితి

శ్రీనగర్‌లోని క్రమబద్ధ సమీపంలో నిన్న ఉదయం కాశ్మీరీ పండిట్‌లు గుంపు పోలీసులతో సంఘర్షణకు దిగిన పరిణామంగా 22 మంది పోలీసులతో సహా 42 మందికి గాయాలు తగిలాయని, వారిలో తొమ్మిది మంది పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్టు తెలుస్తున్నది.

హజరత్‌బల్ దర్గావద్ద నిన్న ఉదయం సత్యాగ్రహం చేస్తున్న అయిదుగురు పండిట్‌లను అరెస్టు చేయగా ఈ సంఘర్షణకు దారి తీసింది. ఈ సత్యాగ్రహాన్ని చూడడానికి వచ్చిన ప్రదర్శకులు శారదానాథ్ దేవాలయం వైపుకు వెళ్ళడానికి ప్రయత్నించగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు.

అయితే పోలీసులను దిక్కరించినగుంపు దౌర్జన్య దర్శనకు దిగడంతో పోలీసులు లాఠీచార్జి, అశ్రువాయువును ప్రయోగించారు.

రిజర్వు బ్యాంకుతో ఉత్తరప్రత్యుత్తరాలు

హిందీలో జరిపే లేదీ

యు. పి. ప్రభుత్వం వాయిదా వేయడంపట్ల లోహియా విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 23— "మంచి ప్రభుత్వాన్ని ఏర్పరచడం మంచికాదు, కొదిపిల్లల వల్ల సాధ్యపడదని" సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ లోహియా నిన్న ఇక్కడ అన్నారు.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రిజర్వు బ్యాంకుతోను, తదితర ప్రభుత్వ సంస్థలతోను జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలను వచ్చే ఆగస్టు 24 వ తేదీ నుంచి హిందీలో జరపడానికి నిర్ణయించినట్టు చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ డాక్టర్ లోహియా పై విధంగా అన్నారు.

ఉత్తరప్రదేశ్ ఆర్థిక మంత్రి పుల్లాన్ పూర్‌లో రిజర్వు బ్యాంకుతో ఈ విషయాన్ని గురించి సంప్రదించ వచ్చునట్టు ఎటువంటి పరిస్థితిలో కూడా తేదీని వాయిదా వేయడం జరగదని తనకు హామీ ఇచ్చినట్టు డాక్టర్ లోహియా చెప్పారు. అటువంటప్పుడు ఈ తేదీని ఆగస్టు 26 వరకు పొడిగించవలసిన అవసరం ఏమి వచ్చినదని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు ప్రశ్నించారు.

ఇంగ్లీషును దోడనా భాషగా కాలేజీలు యూనివర్సిటీల నుంచి తీసివేయడం వలన అవసరాన్ని ప్రస్తావించి ఇందుకు కేంద్రం గానుక వ్యతిరేకించే ఏకంలో దానితో సంప్రదించ పద్ధతిగా ధైర్యం వుండాలని డాక్టర్ లోహియా అన్నారు.

తమకు ఇండియా నుంచి 8.5 కోట్ల విలువగల వస్తువులను ఎగుమతి చేయాలని కోరి ప్రభుత్వ వాణిజ్య సంస్థకు దక్షిణ కొరియా ఆర్డరు ఇచ్చినట్టు న్యూఢిల్లీ వార్త.

ఇండియా ఆర్థిక అభివృద్ధి కృషిలో అమెరికన్ల పాత్ర

-రాయబారి బౌల్జ్ సమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 28—

ఇండియాలో వున్న అమెరికావారు జాతీయ సమైక్యతను విచ్ఛిన్నం చేస్తున్నారని విమర్శించేవారు 19 వ శతాబ్దపు దృష్టితో మాట్లాడుతున్నారని ఇండియాలో అమెరికా రాయబారి చెస్టర్ బౌల్జ్ అన్నారు.

అమెరికాలో విదేశీయులు ఉండడం పోకరం అని విశ్వసించే అమెరికావారి అభిప్రాయాలకు ఎంత అర్థంఉందో ఈ విమర్శలో కూడ అంతే అర్థం ఉందని ఆయన అన్నారు.

"అమెరికన్ రిపోర్టర్"లో వ్రాసిన ఒక వ్యాసంలో ఇటువంటి అభిప్రాయాలు పొరుమూర్ఖతను సూచించడమేగాక ప్రమాదకరం కూడ అని బౌల్జ్ అన్నారు.

ప్రస్తుతం అమెరికాలో 50 వేల మంది మరుతరాలీయులు ఉన్నారని ఆయన అన్నారు. వీరిలో అత్యధికంగా అమెరికాలో స్థిరపడినవారు. చదువుకుంటున్నవారు ఉద్యోగాలు చేస్తున్నవారు ఉన్నారని ఆయన అన్నారు.

వీరిలో చాలామంది అమెరికా పౌరులుగాని లేక అమెరికా పౌరసత్వాన్ని స్వీకరించాలనుకుంటున్నవారుగాని అయి ఉన్నారని బౌల్జ్ అన్నారు. ఎలాగా డాక్టర్లు శాస్త్రవేత్తలు. ఇంజనీర్లు వీళ్ళు ఉండడంలేదు కాలిఫోర్నియాలో వ్యవసాయంచేసేవేళ్ళుకూడ ఉన్నారని ఆయన అన్నారు వీరుగాక అమెరికా విశ్వవిద్యాలయాలలో చదివేవారు అనేక మందికూడ నరని అమెరికా రాయబారి అన్నారు.

ఇండియాలో అమెరికావారు స్త్రీలు, పురుషులు, పిలలు కలిపి ఏనిమిది వేల మందికి పైగా వున్నారని ఆయన అన్నారు.

వీరిలో అమెరికా ప్రభుత్వోద్యోగులు, వారి మీద ఆధారపడినవారు కలసి 1870 మంది వున్నారని. పీస్‌కోర్స్ వలంటీర్స్ 1200 మంది వున్నారని. మరూడు మూడు వేల మంది వ్యాపారస్థులు వారి భార్యా పిల్లలువున్నారని ఆయన అన్నారు. ఇండియా యూనివర్సిటీలలో 193 మంది విద్యార్థినీ రులు 42 మంది విద్యార్థులు వున్నారని ఆయన అన్నారు.

వీరుగాక 2600 మంది క్రిస్టియన్ మిషనరీలు. వారి కుటుంబాలవారు వున్నారని. వీరిలో చాలామంది ఉత్తర హిందూస్తానంలో వివిధ ప్రాంతాలవారికి సహాయపడుతున్నారని అమెరికా రాయబారిఅన్నారు.

అమెరికా విదేశాంగశాఖకుచెందిన పీస్ కార్ప్ మందో తన్ను మిగతావారికి ఇండియా ప్రభుత్వంతో ప్రత్యక్ష సంబంధం ఎంతమాత్రం లేదని ఆయన అన్నారు. అధిక సంఖ్యాకులు ఇండియాకు ప్రత్యేకంగా లాభం చేకూర్చగల ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు సాంకేతిక సహాయ కార్యక్రమాలలో వున్నారని ఆయన అన్నారు.

అమెరికా వ్యాపారులు, సాంకేతిక నిపుణులు కొంతకాలం ఇక్కడివున్న తరువాత ఇండియా ఆర్థికాభివృద్ధికి దోహదంచేసే తమ పెట్టుబడులను ఇక్కడే వదలిపెట్టి తమ దేశానికి వెడతారని ఆయన అన్నారు.

అమెరికా విద్యావేత్తలు. విద్యార్థులు మరొక సంప్రదాయంలో తమకుగల వరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకొని తమ దేశప్రజలకు తెలియజేస్తారని ఆయన అన్నారు

భారతీయులు, రవ్వస్సు అమెరికన్లు, ఉపాసువారు, క్రిజిలియన్లు తమ మధ్య అభిప్రాయభేదాలున్నప్పటికి వెండెర్ పిక్కి చెప్పినట్టు "ఒక ప్రపంచం"లో ఉంటున్నామనే విషయం గుర్తించాలని బౌల్జ్ అన్నారు

ప్రపంచంలోని వివిధ దేశాల మధ్యఇంకా ఎక్కువ సంబంధ బాంధవ్యాలు అభివృద్ధి కావాలి. గ్రహాంతరయుగంలో మనలను విడిదీసే కృత్రిమగోడలకు తావులేదని బౌల్జ్ అన్నారు.

విదేశీ ఆర్థిక సహాయం, ఋణాల వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 28— ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి భాగంలో రు. 2 163 22 కోట్ల విదేశీ ఆర్థిక సహాయం వినియోగం కాక నిల్వవుంది. దాయిందని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన చేస్తూ తెలియచేసింది.

అనేక విదేశాలతోను, ఋణాలిచ్చే విదేశీ సంస్థలతోను రు. 7 204 44 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయం పొందే విషయం గత మార్చి 31 వ తేదీతో అంతమయిన కాలంలో ఒప్పందాలు కుదిరాయి.

మార్చి 31 వ తేదీ వరకు 5934 88 కోట్ల రూపాయల మేరకు విదేశాలకు అప్పులు ఇచ్చారు.

ఆర్థిక సహాయం చేసిన దేశాలలో అధిక మొత్తాన్ని ఇచ్చిన దేశం అమెరికా పి. ఎల్. 480 పథకం క్రింద ఇచ్చే ఆర్థిక సహాయం కాక 2 277.66 కోట్ల రూపాయలను అమెరికా ఇచ్చింది.

తర్వాత స్థానం బ్రిటిష్ యూనియన్‌ది, 1,021.13 కోట్ల రూపాయలను రిప్యా ఇచ్చింది. 749 8 కోట్ల రూపాయలను పశ్చిమ జర్మనీ, 648 9 కోట్ల రూపాయలను ఫ్రెంచ్ ఇచ్చాయి.

ప్రపంచ బ్యాంకు 750.32 కోట్ల రూపాయలను, అంతర్జాతీయ అభివృద్ధి అసోసియేషన్ 667.01 కోట్ల రూపాయల సహాయాన్ని చేశాయి.

చైనాలో అంతర్యుద్ధ పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

అధికమైన ప్రేలుడు శబ్దాలు వినిపించినప్పుడు మావో వ్యతిరేక దుష్ప్రకటనలు నౌకా స్థావరంలో వున్న సాయుధమైన నౌకలను ప్రేల్చివస్తున్నట్టు కూడా కాంటన్ రేడియో తెలియజేసింది.

నౌకా స్థావరంపై దాడిచేసిన బలాలను భారీ నష్టాలతో ప్రతిఘటించినట్టు ఆ వారం ఉదయం నాలుగు గంటలకు తిరిగి రేడియో పేర్కొనింది.

పీకింగ్ అభిప్రాయసారంగా ఉత్తర ప్రాంతంనుంచి మూడు దినజనల ప్రజా విమోచన సైన్యాన్ని హుటాహుటిని కాంటన్‌కు తరలించారు. ఆ దళాలు కాంటన్ శివార్లలో విడుదుక్తమై వున్నాయి. ఇప్పటికి పట్టణ ప్రాంతాలు మావో వ్యతిరేక బలాల అధీనంలోనే వున్నాయి

మావో వ్యతిరేక శక్తులను అణచివేయడానికి అదనపు సాయుధబలాలు వచ్చినప్పుడు భీకరమైన పోరాటాలు జరిగగలవని భావిస్తున్నారు.

విప్లవ సేనానిలాంటివి వలాయుధులు లయం విజ్ఞుమంటి పైగా కైదీలను ఎట్టుకొని, వీళ్ళు లో కాలి చేసేట్టు కాంటన్‌లో ప్రజలుంచిన కుడ్య పత్రికలు తెల్పుతున్నాయి.

విప్లవ వ్యతిరేకులతో రాజీకి మావో సంసిద్ధత

హాంకాంగ్, ఆగస్టు 28— చైనా కమ్యూనిస్టు పార్టీ అధినేత మావో సేంగ్ పింగ్ యాంగిలి ని జనరల్ వాంగ్ ఎన్-మావో వంటి సాంస్కృతిక విప్లవ వ్యతిరేక నాయకులతో రాజీ కుదుర్చుకొని దాని ప్రయత్నంలో వున్నారని తెలుస్తున్నది. చైనా నిర్మించిన హైడ్రోజన్ బాంబు పింకియాంగ్ రాష్ట్రంలో కలదు.

ఏప్రిల్ నిరిష్కారానికి పీకింగ్ రాజధానిగా ఇటీవల జనరల్ వాంగ్‌ను ఆహ్వానించినట్టు ఇక్కడిమిత్రులు ఇంగ్లీషుమార్క్సిస్టులు రాజీ తర్పులకు ఆ ఎర్ర వాంగ్ నిముఖుడై వున్నట్టు పీపుల్స్ కాంగ్రెసు సమావేశాన్ని ఏర్పాటుచేయాలని దాదిస్తున్నట్టు కూడా ఆ పత్రిక తెలియచేసింది.

చెన్‌యీపై విమర్శ

పీకింగ్ ఆగస్టు 28— చైనా విదేశాంగ మంత్రి చెన్ యీ తన విదేశాంగ శాఖతో మూడువేలమంది పైగా రెడ్‌గార్డు నిన్న ఇక్కడ సమావేశమై, విదేశాంగ మంత్రి చెన్‌యీని విమర్శించారు. ఈ పద్ధతి ఏర్పాటు గురించి తెలిపే పెద్దపోస్టర్లు వీధులలో ప్రదర్శితమైనాయి చెన్‌యీ తన నేరాలను సంతాంగీకి తెలుపుకోవలసి వస్తున్నట్టు కొన్ని పోస్టర్లు తెలియజేశాయి.

చైనా రక్షణ విధానంపై నాయకులలో విభేదాలు

హాంకాంగ్, ఆగస్టు 28— చైనా రక్షణ విధానంపై గైడెడ్ మిసైల్స్ నిర్మాణంపై సైనిక నాయకులలో తీవ్ర విభేదాలు పొడసూపినట్టు నిన్న పీకింగ్‌నుంచి అందిన వార్తలు తెల్పుతున్నాయి.

సైనిక ఉన్నతాధికారులు, జాతీయ రక్షణ మంత్రిత్వ శాఖ వారంపోయినట్టు ఇటీవల సమావేశమై రక్షణ రంగం కనియంలో ప్రెసిడెంట్ లియూ షావ్ చీ అయన అనుచరులు అవలంబిస్తున్న దాని సత్యపు మార్గాన్ని విరసించినట్టు పీకింగ్ రేడియో ప్రకటించినది

వేతనాల స్తంభన ప్రతిపాదన

శ్రీ ఎస్. ఎ. డాంగే విమర్శ

కొయంబత్తూరు, ఆగస్టు 28— ధరల వేతనాల ఆదాయాలపై కంట్రోలు విధిస్తూ ప్రభుత్వం ఎన్ని ఆర్డినెన్సులను జారీచేసినప్పటికీ ప్రయోజనం వుండదు సామ్యవాదులు కాపిటలిస్టులు, గుత్తపెట్టుబడిదారులు దొరుకొనకుండా సమర్థమైనవర్గాలు అవసరమని కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే అన్నారు.

తమిళనాడు కిస్సైర్ కార్మికులసభలో ఆయన మాట్లాడుతూ వేతనాలను పెంచకపోయినప్పటికీ ప్రస్తుత వ్యవస్థలో ధరలు పెరగాలనని. వేతనాలను స్థంభింపచేయడం ద్వారా ధరలు పడిపోవని అన్నారు.

గుత్తపెట్టుబడిని వెనకకి తీయడంలో ప్రభుత్వం విఫలం కావడంవలన ప్రస్తుతం పారిశ్రామిక రంగంలో మాంద్యం ఏర్పడినదని ఆయన అన్నారు

ఎగుమతుల తగ్గుదల నిరోధానికి చర్యలు

ఆర్థిక మంత్రిత్వశాఖ రిజర్వుబ్యాంకు

న్యూఢిల్లీ, ఆగస్టు 28— ఎగుమతుల తగ్గుదలను నిరోధించి ఎగుమతులను అభివృద్ధికి గైకొనవలసిన తర్యలను దూరాలోచించేందుకు ఆర్థిక మంత్రిత్వశాఖ రిజర్వు బ్యాంకు మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరుగుతున్నాయి.

ఎగుమతిచేసే కొన్ని ప్రత్యేక వస్తువులకు ప్రమాణం ఇచ్చే ఆర్థిక సహాయాన్ని అధికం చేయాలన్న ప్రతిపాదన ప్రస్తుతం పరిశీలనలో వున్నది.

ప్రస్తుతం ఇచ్చే ఆర్థిక సహాయం రేటు 10 శాతం నుంచి 20 శాతం వరకు వుంది. ఈ ఆర్థిక సహాయం రేటును అధికంగా మూడునుంచి అయిదు శాతం వరకు పెంచాలన్న యోచన వున్నది.

ఈ సంవత్సరం మొదటి అయిదు నెలలలోను 8700 లక్షల డాలరుల విలువగల వస్తువులు ఎగుమతి అయినాయి.

కేరళలోని శబరిగిరి జల—విద్యుత్ ప్రాజెక్టు

###

విజయవాడలో "గృహవైద్యం" గ్రంథావిష్కరణ

కేంద్రమంత్రి డాక్టరు రావుచే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 28 — ఆంధ్ర ఆయుర్వేద బోర్డు అధ్యక్షులు డాక్టరు యార్లగడ్డ పాటి సూర్యనారాయణగారు చేరచిన దివి "గృహ వైద్యం" గ్రంథావిష్కరణ మొన్న రాత్రి ఇక్కడ బెజవాడ మెడికల్ ఆఫీసర్స్ హాలులో కేంద్ర మంత్రి డాక్టరు కె. ఎల్. రావు చేశారు.

ఏలూరు వేణుగోపాల్ దేవిక గారు సభ్యులు డాక్టరు టి. వి. సి. చలపతిరావు అధ్యక్షత వహించారు.

డాక్టర్ కె. ఎల్. రావు గ్రంథావిష్కరణ చేస్తూ, ఆయుర్వేదాన్ని అభివృద్ధిపరచవలసిన అవసరాలను ఎంతైనా కలదని, అది మన శరీర తత్వానికి అనుగుణంగా వున్నదని తోస్తుందని అన్నారు.

విజయవాడ పాశ్చాత్య వైద్య సమర్థుని స్థానిక వైద్యులందరు కలిసి సహకారాన్ని పరిశ్రమించి వుండడానికి ప్రయత్నం చేయాలని అన్నారు.

డాక్టరు సూర్యనారాయణ గ్రంథాన్ని పరిచయం చేసిన ఆన తరం శ్రీ తిరువళి వెంకటేశ్వరస్వామి కృతి సమర్పణ చేశారు.

డాక్టరు టి. ఎస్. శంకరరావు, డి. ఎల్. నారాయణ, నోరి వెంకటశాస్త్రి, వీరరాజు వెంకట్రావు, కవిరాజు మోహన్ సిరిమల్లి హనుమంతరావు, ఎం. వి. కృష్ణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

నందిగామ భూమి తనఖా బ్యాంకి

అధ్యక్షునిగా శ్రీ బండి తిరుపతయ్య తిరిగి ఎన్నిక

నామవరం, ఆగస్టు 28 — కృష్ణా జిల్లా నందిగామ సహకార భూమి తనఖా బ్యాంకి నూతన పాలకవర్గం ఎన్నిక 24వ తేదీన శ్రీ చక్కూరి నరసింహారావు అధ్యక్షతన జరిగింది.

శ్రీ బండి తిరుపతయ్య అధ్యక్షులు, శ్రీ మేడపాటి రామలింగారెడ్డి ఉపాధ్యక్షులు, డాక్టరు మంకర సుబ్బారావు కోశాధికారిగా ఎన్నికయారు. డైరెక్టర్లు శ్రీయుతులు కొమ్మన వెంకటప్పయ్య, కొటా రామారావు, మల్లెల నరసయ్య, కాసుమాను రామకోటేశ్వరరావు, పొన్నెం బ్రహ్మయ్య, అలపాటి లింగయ్య.

ఎన్నిక ఫలితం ప్రకటించిన వెంటనే కాసనసభ్యులు శ్రీ రేపాల బుచ్చయ్య విశేషమైన [illegible] ఈ బ్యాంకు అధ్యక్షుడుగా వున్నప్పుడు ఆయన బ్యాంకు పురోభివృద్ధిని అభినందిస్తూ బ్యాంకు పురోభివృద్ధి ఆకాంక్షించారు.

ఓరిస్సానుంచి మంజూరు ధాన్యాన్ని ఎగుమతి చేయడానికి పర్మిట్లను జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విన్నపం పంపుతువని కీర్ వార్త.

రూ 10 లకే రేడియో

బేటరీ సెల్సుతో పని చేసే ట్రాన్సిస్టర్ పాకెట్ రేడియో, అన్ని తాగలకూ గ్యారంటీ గల ఉపకరణ తయారీ-ప్రవేశం తరంలో స్థానికంగా అభివృద్ధి ప్రదేశాలనుండి సంగీతం, వార్తలు వినవచ్చు. మా కొత్త పథకం ప్రకారం రూ. 10 లకే ఈ ట్రాన్సిస్టర్‌ను మీరు పొందవచ్చు. పాకింగ్, పోస్టేజి రూ. 2.00 అవుతుంది. కోటుకేసు ఉచితం. వి. పి. పి. కి రాయండి. నచ్చనిచో డబ్బు వాపసు జేయబడును.

American Trading Agency, Durgiana (R-3) Amritsar

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటి బోర్డు, ఆపరేషన్ సర్కిల్ (జనరేషన్ వింగ్) విశాఖపట్నం-2

టెండరు నోటీసు

ఈ క్రింది సంతకందారుచే 28—8—1967 సా॥ 3 గంటలవరకు క్రింద సూచించిన స్టోరేజి సామగ్రి కొరకు టెండర్లు ఆహ్వానించబడినవి. టెండరు ఫారాలు ఆఫీసు పని వేళలలో విశాఖపట్నంలోని పై అడ్రసువద్ద నీడ్డా చెల్లించి కొనదగినవి. టెండర్లు సాయం 4 గంటలకు హాజరుకాదగిన టెండరుదారు సమక్షమున తెరువబడును.

క్ర నెం.	స్టోర్సు పేరు	అందవలసిన పరిమాణము మొత్తము సంఖ్యలో (పరిమాణము)	ఎర్నెస్టు మనీ రూ.	కంట్రాక్టు పీరియడు	టెండరు ధర రూ.
1.	విద్యుత్ స్టోర్సు ఏంహోలం	22 100 సంఖ్య	275/-	15 రోజులు	5-10
2.	వెంట్రుక స్టోర్సు, బొమ్మూరు	22 200 సంఖ్య	275/-	15 రోజులు	5-10

ఈ క్రింది సంతకందారు ఆఫీసు పనిచేయు దినములలో, పనిచేయు కాలములో 13—9—1967 నుండి టెండరు డాక్యుమెంట్ల ధర వాటికి ఎదురుగా నిదానరించిన మొత్తం నగదు రూపంలోగాని మనీఆర్డరుద్వారాగాని లేదా డిమాండు డ్రాఫ్టుద్వారా సూపరింటెండింగు ఇంజనీరు, ఆపరేషన్ సర్కిల్, విశాఖపట్నం-2 ఆక్కౌంటుపై చెల్లించి పొందవచ్చును. ఆఫీసు పనివేళలలోను తిరిగియివ్వబడదు.

టెలిగ్రామ్సు : GENERATION
టెలిఫోను : 2410.

(సం) టి. రమణారావు,
సూపరింటెండింగు యింజనీరు.

"భూమిశిస్తుపై ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మకండి".

కడపజిల్లా పర్యటనలో ప్రజలకు ఇరిగేషన్‌శాఖమంత్రి శ్రీ సిద్దారెడ్డి విజ్ఞప్తి

కడప, ఆగస్టు 28 —

ప్రతిపక్షాల వినాదాలకు మోసపోవద్దని, పన్ను వసూలు చేయనిచో ప్రభుత్వం కష్టాలను పరిశీలించాలని ఇంగేషన్ శాఖ మంత్రి శ్రీ సిద్దారెడ్డి ప్రజలకు విజ్ఞప్తిచేశారు

కడప జిల్లా ఎల్ ఆర్ పని పథకం సమితిలోని గాలివీడులో ఒక బహిరంగసభలో మాట్లాడుతూ శ్రీ సిద్దారెడ్డి ప్రతిపక్షాలు భూమిశిస్తును వ్యతిరేకిస్తూ వుండగా, ప్రజలు పాలు, స్కూళ్ళు, రోడ్లు మొదలగు సౌకర్యాలను కల్పించాలని కోరుతున్నారని అన్నారు.

భూమి శిస్తుద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం దాదాపు 20 కోట్లు కాగా, నాగార్జునసాగర్ వారి మీదనే ప్రభుత్వం 130 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిందని చెప్పారు.

భూమిశిస్తు పన్నును గురించి ప్రసంగిస్తూ అయిన రైతులు గత మూడు నాలుగేళ్ళుగా వున్నదానికి మించి ప్రభుత్వం శిస్తు పెంచబోవడం లేదని వివరించారు.

కాసవసాయికి ఈ కొత్త విధివల క్రితం సంవత్సరంగాని. అందుకు క్రితం సంవత్సరంగాని వచ్చినదానికి పెంచి కొటియిరాయలు తక్కువ వసూలవుతుందని అయన చెప్పారు.

పది రూపాయలలోపు శిస్తు రద్దుచేయడంతో ప్రభుత్వానికి సుమారు మూడు కోట్ల రూపాయల నష్టం వస్తుందని మొత్తం నాలుగుకోట్ల నష్టం కాగలదని కనుక పతి పక్షాల మాటలు నమ్మరాదని అయన అన్నారు.

భూమి శిస్తును వ్యతిరేకించడమంటే అభివృద్ధిని వ్యతిరేకించడమే కాగలదని, కనుక ప్రభుత్వం సహకరించాలని, సమితి అధ్యక్షులు, సంచాలకుల అధ్యక్షులు ప్రజలకు విజ్ఞప్తులను తెలియజేయాలని అయన విజ్ఞప్తి చేశారు.

కుషావతి ప్రాజెక్టుపై మంత్రి వివరణ

లక్కిరెడ్డిపల్లి సమితి అధ్యక్షుడు సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ ఇరిగేషన్ మంత్రి శ్రీ సిద్దారెడ్డి ఆ సమితిలోని కుషావతి ప్రాజెక్టు ఆర్థికంగా లాభసాటి కాదని ఇంజనీరింగ్ శాఖ తన అభిప్రాయం తెలియజేసినట్లు చెప్పారు.

ఈ పథకాన్ని తిరిగి పరిశీలించాలని తాను ఇంజనీరింగ్ నిబ్బందికి కోరినట్లు అయన చెప్పారు.

గాలివీడులో మంత్రులకు ముందు శ్రీ రాజగోపాలరెడ్డి (వి. ఎల్. వి) స్వాగతం చెప్పారు.

అనంతపురం జిల్లాకు పరిహద్దుగల రాయచోటి తాలూకాకు చెందు ప్రాంతంగా ప్రకటించాలని శ్రీ రాజగోపాలరెడ్డి విజ్ఞప్తి చేశారు.

లక్కిరెడ్డిపల్లి సమితిఅధ్యక్షుడు శ్రీ మూర్తి నారాయణరెడ్డి రాయచోటి సమితి అధ్యక్షుడు శ్రీ నాగిరెడ్డి కూడా కొన్ని అభివృద్ధి పథకాలను గురించి విజ్ఞప్తి చేశారు.

ఈ ఇరిగేషన్ పథకాలను గురించి దర్యాప్తుకు తాను ఉత్తర్వు చేశానని శ్రీ సిద్దారెడ్డి చెప్పారు

రాయలసీమలో ఒక ఎకరానికి నీటిని సరఫరా చేయడానికి వెయ్యి రూపాయలు ఖర్చు అవుతుండగా, తెలంగాణా సర్కారు జిల్లాలో 200 లేక 300 రూపాయలే అవుతుందని అయన అన్నారు

అయినప్పటికి కోటిరూపాయల ఖర్చుతో ఈ జిల్లాలో 80 మైనరు ఇరిగేషన్ పథకాలను కేటట్టినట్లు అయన తెలియజేశారు.

కమలాపురంలో విజయభాస్కర రెడ్డికి సన్మానం

సహకారశాఖమంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డి కమలాపురం పంచాయితీసమితివారు తనకు చేసిన సన్మానానికి సమాధానమిస్తూ గ్రామీణ పునర్నిర్మాణానికి పంచాయితీ రాజ్ సంస్థలే తగు మార్గాలన్నారు.

ప్రతిగ్రామంలోను అనేక వసతులు, సంస్థలు నిర్మాణం చేయున్నా గ్రామీణులు వాటిని వినియోగించుకొనడంలేదని. కొన్ని సందర్భాలలో ఉత్సాహులు హాజరుకావడం లేదని అన్నారు

సహకార, విద్యా సంస్థలలో రాజకీయాలను ప్రవేశపెట్టవద్దని అయిన సమితి సభ్యులకు విజ్ఞప్తిచేశారు.

భూగర్భ జలపరిశోధన

భూగర్భజల పరిశోధన విషయాన్ని ప్రస్తావించి శ్రీ సిద్దారెడ్డి మొదటి దశలో ఆరు జిల్లాలకాలలో ఈ పరిశోధన కొనసాగాలని ఉత్తరువు చేసినట్లు చెప్పారు.

చెనేతపురి సత్యాగ్రహం వాయిదా

విజయవాడ, ఆగస్టు 28 — వచ్చే నెల రెండవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా సత్యాగ్రహం చేయడానికి ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెసు నిర్ణయం తీసుకొన్నవిషయ చేనేత పరిశ్రమను ఎదుర్కొంటున్న దిక్కు మాలిన స్థితిని పరిశీలించి పరిష్కరించడానికి దక్షిణ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశాన్ని బెంగుళూరులో ఈనెల 19 వ తేదీన జరపడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించి అ సమావేశానికి చేనేత కాంగ్రెసు ప్రతినిధులను ఆహ్వానించింది. కారణాంతరాల వల్ల ఆ సమావేశాన్ని వాయిదా వేసి ఈ నెలాఖరులో జరుపుతామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేనేత కాంగ్రెసుకు తెలియచేసింది. కనుక, ముఖ్యమంత్రుల సమావేశం జరిగి ఫలితాలు తెలిసేవరకు చేనేత కాంగ్రెసు తలపెట్టిన సత్యాగ్రహార్యక్రమాన్ని నిలుపుదలకి విజయవాడలో 24 వ తేదీన సమావేశమైన శ్రీ సున్నపు యల్లయ్య అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించినదని ప్రధాన కార్యదర్శి శ్రీ వగ్గర కోటయ్య ప్రకటించారు.



విజయవాడలో శ్రీ తేలప్రోలు బాపనయ్య ఇంగ్లీషు మీడియం స్కూలుకు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ టి. వి. రామయ్య ప్రారంభోత్సవం చేశారు. సభకు అధ్యక్షతవహించిన కేంద్ర మంత్రి డాక్టర్. కె ఎల్. రావును కూడా చిత్రంలో చూడవచ్చు

అవసరగడ్డలో మంత్రి శ్రీ సిద్దారెడ్డి ఉపన్యాసం

కాంగ్రెసు క్రమశిక్షణకు విరుద్ధమని శాసనసభ్యులు శ్రీ శివరామప్రసాద్ విమర్శ

పల్లపల్లి, ఆగస్టు 28 — శాసనసభ్యులు సంచేయడం దురదృష్టకరమైందంగాను, తీవ్ర ప్రమాదాలకు దారి తీసేదిగాను భావిస్తున్నాను.

శ్రీ మండలి కృష్ణారావు ఎ. ఐ. సి. సి. సభ్యుడై వుండికూడా గత ఎన్నికలలో తనకు కాంగ్రెసు టికెట్టు యివ్వనందుకు మాకాన్నపై ఒక ఇండిపెండెంట్ అభ్యర్థిని పోటీ పెట్టించి, కాంగ్రెసు అభ్యర్థినైన నాపై దుమ్మెత్తిపోస్తూ వుపన్యాసాలు చేసే. తన అనుచరులను రెచ్చగొట్టి, కాంగ్రెసు వాదులపై దౌర్జన్య చర్యలను జరిపించడం, దానిపై నేను కాలూకా. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులకు పంపించిన రిపోర్టులనుగురించి అప్పుడు రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగావున్న శ్రీ సిద్దారెడ్డి సరిగా జ్ఞాపకం చేసుకుని వుంటే బహుశా ఇంత బాధ్యత రహితమైన వుపన్యాసాన్ని చేసి వుండేవాడు కాదనుకుంటాను. ఒకవేళ ఈ విషయాలన్నీ జ్ఞాపకం వుండి కూడా శ్రీ సిద్దారెడ్డి ఇట్టి వుపన్యాసం చేసివుంటే అది స్థానిక శాసనసభ్యుడనైన నన్ను కించపరచడానికి, నాపై నా అనుచరులైన కాంగ్రెసువాదులపై అరాచక శక్తులను పురికొల్పడానికే వుద్దేశించినదైనట్టు భావించడంలో పొరపాటు లేదనుకుంటాను.

ఏమైనా, ఇట్టి వుపన్యాసంవలన శ్రీ సిద్దారెడ్డి తన మంత్రి పదవికి గల గౌరవాన్నే కించపరచుకోవడం, పార్టీ సయితం వలని ఇల్లంపి పడేయ కాగలదు, ఇటి వుపన్యాసాలు ఒక ఎక్కడ కాంగ్రెసు వాదులను విప్పృహ, విరక్త, కాంగ్రెసేతర అరాజక శక్తులకు పుత్సాహం మాత్రమే కలిగించగలవు. తన వుపన్యాసానంతరం వక్కపట్ల వారి పాలెం, పేకనూడు గ్రామాలలో కాంగ్రెసు వాదులపై జరిపించబడిన దౌర్జన్యకాండను శ్రీ సిద్దారెడ్డి ఒక్కసారి గుర్తుకు తెచ్చుకుంటే ఎన్నికల అనంతరం ఏర్పడిన రాజకీయ కలుషిత వాతావరణాన్ని అయనే చేయలేరా మరింత ప్రోత్సహిస్తున్నట్లు అర్థం చేసుకోగలరు.

ఒకవేళ శ్రీ కృష్ణారావు, శ్రీ సిద్దారెడ్డిగార్ల మధ్య ఏదైనా అభేద్యమైన వ్యక్తిగత సంబంధ బాంధవ్యాలు వుండి వుంటే అటి వ్యక్తి గత సంబంధాలు శ్రీ కృష్ణారావుకు మొత్తం ప్రభుత్వానికి మధ్యవున్న సంబంధాలుగా మార్చి చిత్రించ బూనుకుంటే అది అత్యంత ప్రమాదాలకు దారి తీస్తుందని, అందుకు మంత్రి శ్రీ సిద్దారెడ్డి గారే బాధ్యత వహించవలసి వుంటుందని స్నేహపూర్వకంగా వారికి హెచ్చరిస్తున్నాను.

చీరాలలో కొత్త థియేటరుకు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, ఆగస్టు 28 — ఇక్కడ నూతనంగా నిర్మించిన "నాజ్" థియేటరుకు 26 వ తేదీన గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం ప్రారంభోత్సవం చేశారు.

అత్యంత అధునాతన ఎరికరాలతో సౌకర్యంగా ఉండే విధంగా అమర్చి దానిని నిర్మించినందుకు యజమానులను కలెక్టరు అభినందించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు గుంటూరు "నాజ్" థియేటరు ప్రొప్రయిటరు జనాబ్ ఎస్. ఎం. షెరీఫ్ అధ్యక్షత వహించారు. జనాబ్ ఉస్మాన్ సాహెబ్ అతిథులను పూలమాలలతో సత్కరించారు. మేనేజమెంటు తరపున జనాబ్ బి ఎస్. మహమ్మద్ అహమ్మదులకు సన్మానం జరిపారు.

జిల్లా కలెక్టరు హాలు నిర్మాణంలో పని చేసిన మేస్త్రీలను మేనేజమెంటు వారిచ్చిన సూచన మన్నించి సత్కరించారు.

"శ్రీ వెంకటేశ్వర ఉత్సవం" చిత్రాన్ని ప్రదర్శించారు.

ఇంగ్లీషు భాష అధ్యయనం అవశ్యకత

ఉపరాష్ట్రపతి వివరణ

నాగర్‌కోయిల్, ఆగస్టు 28 — వైద్య, ఇంజినీరింగ్, తదితర వైజ్ఞానిక శాస్త్రీయ విషయాలలో జ్ఞాన సముపార్జనకు ఇంగ్లీషు భాష అత్యవసరమని ఉపరాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి మొన్న ఇక్కడ వివరించారు.

లయన్స్ క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ ఉపరాష్ట్రపతి ప్రస్తుత భాషా వివాదం వల్ల దేశంలో అనైక్యత ఏర్పడగలదని అన్నారు.

వలనా భావను నేర్చుకొనాలని ఇతరులపై ఒత్తిడి తీసుకొనివాడం అనుచితమని అయన అన్నారు.

విపణివీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, ఆగస్టు 28 —

వెండి 1 కిలోగ్రాం	368.00
" 10 గ్రాములు	3.67

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	430.00
పాలకొల్లులో	410.00
అమలాపురంలో	400.00

ధాన్యం

అక్కుమ్ము	81.19
వెంబర్లు	87.13

బియ్యం

అక్కుమ్ము	69.50
వెంబర్లు	76.02

అపరాలు

కందులు	128.00
మినుములు	180.00
పెసలు (కొత్తవి)	113.00
శనగలు	172.00
వేరుశనక్కాయ	113.04
వేరుశనగ పప్పు	171.25
వేరుశనగ నూనె	312.60

మద్రాసు మార్కెట్

(ఓ పెరెంగ్)

మద్రాసు, ఆగస్టు 28 —

వేరుశనగ నూనె	272.00
వేరుశనగ పిండి	40.00
వేరుశనగపప్పు	1.8.00
ఆముదపు నూనె	270.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాదు ఆగస్టు 28 — శ్రీ కె. అయ్యప్రకాశరావు అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. లోన్ నెం. 43989)

[ధరలు 100 కి. గ్రా. లకు]

పసుపు	225.00	250.00
కందులు	130.00	136.00
ఎర్ర కందులు తిన్నవి	125.00	128.00
పెసలు	105.00	110.00
మినుములు	180.00	200.00
శనగలు	180.00	185.00
తులసలు	68.00	71.00
నత్తగింజలు	59.00	60.00
మంచినూనె	30.00	—
పెద్ద కందిపప్పు	182.00	185.00
చిన్న కందిపప్పు	170.00	175.00
మినపపప్పు	260.00	272.00
పెసరపప్పు	170.00	175.00
సిరి శనగపప్పు	200.00	215.00
ఇలాతికాయ	75.00	80.00
దనియాలు	115.00	125.00
శనగపప్పు	210.00	215.00
నెల్లం	185.00	195.00
మిర్చి	150.00	215.00
వంతవందు	250.00	400.00
ఉల్లిగడ్డలు	23.00	26.00
గోదుమలు	145.00	150.00
కుసుమలు	90.00	95.00
నువ్వులు [తెల్లవి]	180.00	200.00
ఎర్ర గోదుమలు	—	—
సుక్క గోదుమలు	—	—
ఇలాతి పలుకులు చిన్నవి	116.00	123.00
ఇలాతి పలుకులు పెద్దవి	190.00	200.00
ఆముదాలు	120.00	125.00
తైదలు	60.00	70.00

తెనాలిలో కుటుంబ నియంత్రణ కేంద్రం

నెలకొల్పవలెనని కేంద్ర ప్రభుత్వానికి రెడ్‌క్రాస్ సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, ఆగస్టు 28 — రాష్ట్ర ఆరోగ్య విద్య పథకం శాఖల మంత్రి శ్రీ వెలిగళ్ళ సత్యనారాయణరావుకు తెనాలి రెడ్‌క్రాస్ సంఘం యాజమాన్యాన ఆటివల సన్మానం జరిపారు. సభకు అధ్యక్షత వహించిన అర్ డి ఒ శ్రీ జి. వెంకటరెడ్డి తమ సంఘానికి మాజీ అధ్యక్షులైన శ్రీ సత్యనారాయణరావు మంత్రి కావడం సంతోషదాయక మన్నారు.

సంఘం తరపున కార్యదర్శి శ్రీ రెడి పత్తుల రామిరెడ్డి మంత్రికి సన్మాన పత్రం సమర్పిస్తూ, సంఘం భవనం పై భాగాన మీటింగు హాలును నిర్మించడానికి, కేంద్ర ప్రభుత్వంవారు దేశవ్యాప్తంగా నెలకొల్పుతున్న కుటుంబ నియంత్రణ కేంద్రాలలో ఒకటి తెనాలిలో నెలకొల్పడానికి మంత్రి సహాయ సహకారాలను అర్థించారు.

సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ కె. రామకృష్ణ పరమహంస చాయా చిత్రాన్ని మంత్రి ఆవిష్కరించారు.

కాసనసభ్యులు శ్రీ యడ్లపాటి వెంకటరావు, శ్రీ కె. కోళయ్య, డాక్టరు ఎలసాని మూర్తివాణి, శ్రీ సత్యనారాయణరావును అభినందిస్తూ ప్రసంగించారు. సన్మానానికి కృతజ్ఞతను వెలిబుచ్చుతూ శ్రీ సత్యనారాయణరావు ఉచిత రీతిన సమాధానం చెప్పారు. సహాయ కార్యదర్శి శ్రీ కుడవల్లి నాగేశ్వరశర్మ వందనసమర్పణం చేశారు

పారిశ్రామిక శిక్షణ కేంద్రం

స్థానిక పారిశ్రామిక శిక్షణ కేంద్రాన్ని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ బొంతు వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. విద్యుత్తుశాఖ శ్రీ కె వెంకటేశ్వరరావు కేంద్రం తరపున చిరోహ్మ జపపత్రికి రు 201 లు మంత్రికి సమర్పించారు.

మంత్రి శ్రీ సత్యనారాయణరావు ప్రసంగిస్తూ, తెనాలి పారిశ్రామిక శిక్షణకేంద్రానికి సుమారు 19 ఎకరాల స్థలంలో పనిముట్టు రైల్ స్టేషన్ వద్ద నూతనంగా నిర్మించిన భవనాలకు వచ్చే ఆక్టోబరులో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరపగలరని తెలియజేశారు.

ఇన్స్పెక్టరు శ్రీ ప్రహ్లాదరావు వందన సమర్పణం చేశారు.

ఆయుర్వేద ఫార్మశీ

మంత్రి శ్రీ వెలిగళ్ళ సత్యనారాయణరావు స్థానిక శ్రీ భరద్వాజ ఆయుర్వేద కోఆపరేటివ్ ఫార్మశీ తరపున అధ్యక్షులు శ్రీ కట్టా సుబ్రహ్మణ్యశాస్త్రి ఉపాధ్యక్షులు శ్రీ గోగినేని వెంకటనుబ్బయ్య పనితీరు సమర్పిస్తూ, స్థానిక సంస్థలు నిర్వహించే ఆయుర్వేద ఆసుపత్రులలో నాలుగైదు జిల్లాలలో తయారయిన ఫార్మశీ ఔషధాలను సరఫరాచేసే అవకాశం కలిగించవలసినవి. ఫార్మశీకి సొంత భవనం నిర్మించుకోవడానికి గృహ నిర్మాణాల సంస్థల సహాయం లభించడానికి తగు సహాయం చేయవలసిని కోరారు.

లజపతిరాయ్ క్లబ్బు

తెనాలి, ఆగస్టు 28 — స్థానిక లజపతిరాయ్ మెమోరియల్ క్లబ్బు సర్వసభ్య సమావేశం 20వ తేదీన జరిగినది. ఈక్రింది నూతన కార్యవర్గాని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: అధ్యక్షులు : శ్రీ కోగంటి రాధాకృష్ణమూర్తి. ఉపాధ్యక్షులు : శ్రీ మాకోటి రాధాకృష్ణమూర్తి. కార్యదర్శి : శ్రీ జాన్పూరి వెంకటసుబ్బారావు. సంయుక్త కార్యదర్శి శ్రీ జాన్తి లింగారావు కోశాధికారి : శ్రీ కోడి వెంకటలక్ష్మీనారాయణశర్మ సభ్యులు: శ్రీయుతులు జంపాల శ్యామసుందర్, ప్రసాద్, అందూరి బాలరావు. దుమ్మాడి వెంకట జగన్మోహనరావు మహమ్మద్ తమీజుద్దీన్.

తొలుత శ్రీ నన్నపనేని వెంకటరావు స్వాగతం పలికారు.

ఆవుల గోపాలకృష్ణమూర్తి

ప్రథమ వర్ధంతి : ఎడవ తేదీన

తెనాలి, ఆగస్టు 28 — సుప్రసిద్ధ సన్మానసభ్యవాది శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి ప్రథమ వర్ధంతి ఇక్కడ వచ్చినెల ఎడవ తేదీన జరపబడినది. ఈ సందర్భంగా అయన సంస్మరణ సంచికను వెలువరించడానికి, జరిగిన సభను జరపడానికి మొన్న స్థానిక రెడ్‌క్రాస్ భవనంలో జరిగిన సమావేశంలో నిర్ణయించారు సమావేశానికి డాక్టరు వెంపటి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని కొనసాగించడానికి 30 మంది సభ్యులతో కూడిన ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటుచేశారు.

తెనాలి

తెనాలి, ఆగస్టు 28 — స్థానిక హిందీ ప్రేమీమండలి మహావిద్యాలయంలో డాక్టరు ఎలసాని మూర్తివాణి అధ్యక్షతన హిందీ యోగ్యతాపత్రాల వితరణోత్సవం ఇటీవల జరిగినది మండలి అధ్యక్షులు శ్రీ గుంటూరు రాజేశ్వరరావు స్వాగతం పలికారు. ఆర్. డి. ఒ. సతీమణి శ్రీమతి జి. సావిత్రి వెంకటరెడ్డి యోగ్యతాపత్రాలను, బహుమతులను పంచారు. ఆర్ డి.ఒ శ్రీజి వెంకటరెడ్డి హిందీ భాష ప్రాముఖ్యతను వివరించారు.

ఈ సందర్భంగా ప్రముఖ వక్త, వయోవృద్ధులు శ్రీ మతుకుమల్లి వెంకటలక్ష్మీనరసింహారావుకు సూచన తర్వాతలను, పండితులను బహూకరించి సత్కరించారు

బి.ఎస్ ఆర్ కాలేజి కమిటి ప్రెసిడెంటు శ్రీ పెద్దాపోలు సీతారామయ్య ప్రసంగించిన పిదప ప్రిన్సిపాల్ శ్రీ తోట్టాపాటి నాగేశ్వరరావు వందనసమర్పణం చేశారు.

సి. పి. డబ్ల్యు. డి. మద్రాసు

అప్రాన్ నిర్మాణమునకు మరియు గన్నవరం (విజయవాడ) వద్ద సివిల్ ఏరోడ్రోమ్ సెకండరీ రన్‌వే అభివృద్ధి పరచుటకుగాను స్టిక్యూటివ్ ఉంజనీరు. మద్రాసు సెంట్రల్ డివిజన్. (నార్త్) సి పి డబ్ల్యు డి నెం. 35 హాడోస్‌రోడ్ సెంగ డాక్టరు, మద్రాసు.6, 6-9-67 వరకు పెట్టి తీసికొనగోరుతున్నారు. అందవ పేయబడిన డిపాజిట్ 25314/- పెండరు ఫారం వెల రు 5/- విగతా వివరములకు ఇండియన్ పోస్టు ఆర్డరు 30-8-67 దూడండి.

davp 635 462 /67.

కడుపునొప్పులు, మూర్ఛలు, నరముల దుర్బలత

వర్మ వ్యాధుల ప్రత్యేక నిపుణులగు "నాడీ వైద్యుడు" డా॥ ఆర్. ప్రసాద్ B. A. M. & S. గవర్నమెంటు రిజిస్టర్డు విధముగ క్యాంపులు చేసి రోగులను పరీక్షించి మందులు నియ్యగలరు.

ఒ. గొట్టు : గీస్ లాడ్జి, బ్రాంకురోడ్డు సెకండు 1. 2 శనివారాలు.

రోగి చేతి నాడిని మాత్రమే పరీక్షించి వ్యాధి లక్షణములను చెప్పగల ప్రత్యేకత గలవారు. వివరములకు:

రవీంద్ర నర్సింగు హోం,
చీరాల, గుంటూరు జిల్లా.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటిబోర్డు ఆపరేషనుసర్కిల్ జనరేషనువింగ్)

విశాఖపట్నం — 2.

టెండరునోటీసు

ఈ క్రింది సంతకందారుచే విశాఖపట్నం లేక వారి ఆఫీసువద్ద 9-10-1967వ తేదీ సా॥ 3 గంటల వరకు. విశాఖపట్నం పవర్ హౌస్ స్టోర్సు, విశాఖపట్నం మరియు విజయవాడ ఎవరీహౌస్ స్టోర్సు, విజయవాడ వద్దగల ఎక్కువగానున్న వస్తువులు అమ్మివేయుటకు సీల్డు టెండర్లు తీసికొనబడినవి మరియు అప్రోజ్ హోదరు కొనదలచిన టెండరుదారునుకమీషన్ అని తెరువబడును.

ఎవరీహౌస్ స్టోర్సు : విశాఖపట్నం

1. రస్టన్ లోకోం అమ్మకం
2. వాహనాల విరిభాగాల అమ్మకం
3. పనికిరానివి అమ్మకం & పాంటు అమ్మకం
4. కాపర్, బ్రాస్ లీడ్ మరియు పాలిథిన్ వగైరా షీట్ మెటీరియల్స్ అమ్మకం.
5. కాపర్, బ్రాస్ వగైరా స్క్రాప్ మెటీరియల్స్ అమ్మకం.
6. మిసిలేనియస్ ఎలక్ట్రికల్ మెటీరియల్స్.

ఎవరీహౌస్ స్టోర్సు : విజయవాడ

1. స్టాకింగ్ మెటీరియల్స్‌తో కలుపుకొని ఎవరీహౌస్ మెటీరియల్స్ అమ్మకం.
2. మిసిలేనియస్ ఎలక్ట్రికల్ మెటీరియల్స్ అమ్మకం.

ఈ క్రింది సంతకందారు ఆఫీసువద్ద అన్ని పనిచేయు దినములలో పనిచేయు వేళలలో ప్రతి టెండరు సెట్ వెలగా రూ 4.08 పైసలుగానాని, మని రసీదు ద్వారాగాని డిమాండు డ్రాఫ్టుద్వారాగాని చెల్లించి పొందవచ్చును. టెండరు ఫారంలో పూర్తయిన టెండరు దాఖ్యమెంటు వెల ఇవ్వబడదు.

(సం) టి. రమణారావు.
సూపరింటెండింగ్ యింజనీరు.

టెలిగ్రామ్సు : Generation.
టెలిఫోన్ : 2410.

రిజిస్టర్డు ప్రకటనలు

ప్రకటన

మారోజువారి వ్యాపారమునకు కావలసినంతపాలను Milk, కాల్చుటకు పద్దతిపై మా వద్దకుతెచ్చి సర

రవీంద్ర భారతిలో సదస్సు ఏర్పాటుకు నిరాకరణ

శ్రీ గొతు లచ్చన్న వివరణ

హైదరాబాద్ ఆగస్టు 28— రవీంద్ర భారతిసాంస్కృతికార్యకలాపాలకుమాత్రమే ఉద్దేశింపబడిందనే నెపంతో ఆ థియేటర్‌లో తాము సదస్సును ఏర్పాటుచేసుకోనడానికి దాని అధికారులు అనుమతివిరాకరించారని ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘాధ్యక్షుడు శ్రీ గొతు లచ్చన్న మొన్న ఇక్కడ చెప్పారు.

వెనుకబడిన తరగతులవారి "దుస్థితి" ఇలా వున్నదని ఆయన అన్నారు.

రాజకీయ ప్రముఖులకు సన్మానాలు చేయడానికి, వివాహాది సందర్భాలలో సత్కారాలకు పెక్కుమందికి రాజకీయ సంస్థలకు ఈ థియేటర్ వేదికగా ఉపయోగింపబడుతున్నదని ఆయన అన్నారు.

కర్నూలు జిల్లా ప్రాశస్త్యం

శ్రీ ఓ. పుల్లారెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 28 — కర్నూలు జిల్లాలో పర్వతాలతో పాటు ఇతరమైన విషయాలు కూడా అధిక మవుతున్నట్టు శ్రీ ఓ. పుల్లారెడ్డి తెలియజేశారు. శ్రీ పుల్లారెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్యకార్యదర్శిగా పనిచేసి, పదేళ్ళనాటి రిటైర్ అయ్యారు.

నిన్న సాయంత్రం రవీంద్ర భారతిలో జరిగిన త్యాగరాజ ద్విశత జయంత్యుత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ ఆయన ఈ వ్యాఖ్య చేశారు.

కర్నూలు జిల్లా సాధారణంగా కరవుకు తేరెస్థిక కన్నదని ఆయన అన్నారు.

అయితే, ప్రఖ్యాత ఇంజనీరు, రాజనీతిజ్ఞుడు అయిన డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యతో సహా ప్రఖ్యాత పురుషులు రెండు రోజుల జిల్లాలో జన్మించారని తాచిప్పుడే తెలుసుకొన్నానని అన్నారు.

త్యాగరాజు పూర్వీకులు కూడా ఈ జిల్లా వారేనని ఆయన చెప్పారు.

గవర్నర్‌చే రాష్ట్రపతి గౌరవార్థం విందు

హైదరాబాద్, ఆగస్టు 28— రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుసేన్ గౌరవార్థం గవర్నరు శ్రీ పట్టం తానుపిళ్ళై, శ్రీమతి పద్మజా నాయుడు రేపు విందు చేశారు.

రాజ భవనంలో ఏర్పాటుచేసిన ఈ విందుకు రాష్ట్ర మంత్రులు, ఉభయ సభల అధ్యక్షులు హాజరయ్యారు.

జనసంఘ్ కార్యదర్శి శ్రీ జగన్నాథరావుతోనే ఆగస్టు 26 వ తేదీన మాట్లాడుతూ దేశంలో ఆహారధాన్యాల రవాణాపై గల నిర్బంధాలన్నీ టిని కేంద్ర ప్రభుత్వం తొలగిస్తే మూడేళ్ళలో ఆహారసమస్య పరిష్కారం కాగలదని సూచించినట్టు పాల్వాట్ వార్త.

హైదరాబాద్ కాలేజీలలో రద్దీ తొలగింపుకు చర్యలు

డిగ్రీ తరగతులలో అదనపు సెక్షన్లకు ఉస్మానియా యూనివర్సిటీ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, ఆగస్టు 28 —

ఈ సంవత్సరం కాలేజీలలో ప్రవేశం విషయంలో ఏర్పడిన విపరీతమైన రద్దీని తగ్గించడానికి నగరంలోని కళాశాలలలో బి.ఎస్‌సి., బి. ఎ తరగతులలో అదనపు సెక్షను ప్రారంభించనున్నట్టు ఉస్మానియా యూనివర్సిటీ ప్రకటించింది.

నైపాబాద్ పైప్స్ కాలేజి, వికేంద్రాబాద్ ఆర్ట్స్ పైప్స్ కాలేజి, యూనివర్సిటి మహిళా కళాశాలలో ఈ అదనపు సెక్షన్లను ప్రారంభిస్తారు.

సాయం కళాశాల విషయంలో న్యూసైన్సు కాలేజి సాయం తరగతులు, అన్వారుల్‌ఉలూమ్ కాలేజిలో సాయం తరగతులు, సికింద్రాబాద్ సాయంతరగతులలో మరి కొం. మొదటి సంవత్సరం తరగతులలో చేరే అభ్యర్థులకు, ఈ సంవత్సరం నుంచి ప్రత్యేకంగా ఉద్యోగం, వియస్సులకు సంబంధించిన నిబంధనలను సడలిస్తారు.

ఉద్యోగాలు చేస్తున్న, అర్హత కలిగిన అభ్యర్థు లందరినీ చేర్చుకొన్న పిదప, ఈ సాయం కళాశాలలో కొత్తగా చేరే ఇతరులకు అవకాశ మిస్తారు.

బి. ఎ. తరగతులలో ప్రవేశం దొరకని విద్యార్థినుల విషయంలో నిర్ణీత సంఖ్య దాటేస్సుటికి సాధ్యమైనంత ఎక్కువమందిని చేర్చుకొనాలని నగరంలోని మహిళా కళాశాలకు యూనివర్సిటీ ఒక సర్క్యులర్ జారీచేస్తుంది.

భవిష్యత్తులో నగరంలో ప్రవేశానికి వస్తున్న ఎరిగిన రద్దీని తట్టుకొనడానికి కొత్త కళాశాలలను ప్రారంభించే విషయాన్ని గురించి పరిశీలించాలని యూనివర్సిటీ, ఉన్నత విద్యాశాఖను కోరింది.

ప్రభుత్వ సహాయం(ట్రేడింగ్ గ్రాంట్)తో సాయం తరగతులమగాని, పేరు పద్ధతివిగాని ప్రారంభించే అవకాశాలను చూడాలనికూడా వస్తున్నతమున్న కళాశాలలో కోరింది.

త్యాగరాజు జన్మస్థల మేది?

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 28 — ప్రముఖ వాగ్గేయకారుడు, గొప్పభక్తుడు శ్రీ త్యాగరాజు జన్మస్థలమేది? తిరువూరు జిల్లా లోని పరిశోధనా లేక తంజావూరు ప్రాంతమా?

ద్విశత జయంత్యుత్సవాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి "కర్నూలు జిల్లా కంభం తాలూకా కొత్తపల్లి గ్రామంలో శ్రీ త్యాగరాజు జన్మించారు" అనగా, ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించిన శ్రీ ఓ. పుల్లారెడ్డి మాత్రం "తంజావూరు జిల్లాలోని తిరువారూరులో శ్రీ త్యాగరాజు జన్మించారని అన్నారు.

సాధారణంగా అప్పటికప్పుడు తెలుగులో ఖ్యాతంగా ప్రసంగించే ముఖ్యమంత్రి నేడుమాత్రం ఇంగ్లీషు భాషలో ముందే తయారుచేసుకునివచ్చిన ప్రసంగాన్ని చదివారు.

అయితే, పత్రికలలో ఒకరు మాత్రం త్యాగరాజు జన్మస్థలం గురించి ముఖ్యమంత్రి చెప్పినది నిజమేనా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వెంటనే త్యాగరాజు పూర్వీకులు కర్నూలు జిల్లాకు చెందినవారు" అని జవాబిచ్చారు.

అఖిల భారత వెనుకబడిన తరగతులసభ

వచ్చే నెలలో హైదరాబాద్‌లో ఉపరాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 28 — అఖిలభారత వెనుకబడిన తరగతుల సమాఖ్య ఎనిమిదవ వార్షిక సభ వచ్చే నెల 10వ తేదీ ఉదయం పది గంటలకు గాంధీభవనం ఆడిటోరియంలో ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రారంభోత్సవం చేస్తారు.

సభకు పార్లమెంటు సభ్యులు దొడ్డరిధర్మ ప్రకాశ్ అధ్యక్షత వహిస్తారు.

శ్రీమతి రాజ్యంసిన్హా

మహిళా సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా నియామకం

హైదరాబాద్, ఆగస్టు 28— రాష్ట్ర సమాచారశాఖ డిప్యూటి డైరెక్టర్ శ్రీమతి రాజ్యం సిన్హా మహిళా సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా నియమితురాలయ్యారు. ఆమె మొన్న తన కొత్త బాధ్యతలను స్వీకరించారు.

కొద్ది మాసాల క్రితం శ్రీమతి సీతారామమ్మ ఎడిషనల్ డిరెక్టరు చేసిన అనంతరం ఈ పదవికి ఎవ్వరినీ నియోక్తులను తీయలేదు.

రాష్ట్ర శాసనసభ గత బడ్జెట్టు సమావేశంలో మహిళా సంక్షేమ శాఖ ప్రతిపక్షం ఎమర్కుకు గురియయింది. అందుచేత ఈ పదవికి అయనవారిని నియమించితే దానివల్ల తులు తక్కువదగుతాయని ప్రభుత్వం భావించినట్టు తెలుస్తున్నది.

శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య జన్మదినోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, ఆగస్టు 28 — 'గ్రంథాలయ పితామహ' శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య 78వ జన్మదినోత్సవం ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కొడాటి నారాయణరావు అధ్యక్షతన నిన్న సాయంత్రం రామమోహన గ్రంథాలయంలో జరిగింది.

శ్రీ వణుబారి వెంకటసుబ్బారావు స్వాగతంచెప్పుతూ, శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య సరస్వతీ పుత్రుడు" అనే తత్వాన్ని ప్రబోధం చేశారని, పిల్లలకు పటణానికి వయోవృద్ధులని, "గ్రంథాలయ పితామహుడు" గా పేరొందారని పరిషత్ వాక్యాలలో తెలియజేశారు.

అధ్యక్షులు శ్రీ కొడాటి నారాయణరావు వరకు అధ్యక్షతవహిస్తూ, శ్రీ అయ్యంకి వారిని తెలుసుకోవాలంటే ఆయన నిర్వహించిన ఉద్యమాలను క్రమక్రమంగా తెలుసుకోవాలని అన్నారు.

కేంద్ర విద్యాపరిపాలన మంత్రి డాక్టరు కె. ఎల్. రావు మాట్లాడుతూ శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య గ్రంథాలయోద్యమానికి అయువు ఇచ్చిన, ఆయనవలన భారతదేశానికి గర్వకారణం కాగలదని పేర్కొన్నారు.

శ్రీయుతులు మాగంటి బాపనయ్య, కొడాలి ఆంజనేయులు, వాకాటి పాపారావు, ఇప్పగుంట రాజు లక్ష్మీనారాయణరావు తల్లా ఎంగడి రామహర్షి, శ్రీమతి అయ్యదేవర బాలా శ్రీపురుషోత్తమమ్మ ప్రభృతులు గ్రంథాలయ పితామహుని సేవలను కొనియాడారు.

శ్రీ వెంకటరమణయ్య సమాధానమిస్తూ, లౌకిక రైజ్రభిస్ అథారిటీస్‌వల్ల ఏమి ఎయోజనం కలగలేదని, ఇదివరోటివారికి అడుగులో సత్యత్వం ఈ రోజుల్లోదొరకడం కష్టమవుతోందని, ఎన్నికలలో పిలిచిడబ్బు వ్యయపరచవలసిన ఎరిస్థితి ఏర్పడినదని తెలియజేశారు.

ఉత్తర భారతంలో దక్షిణదేశ భాషలు

విపుల ప్రచారం అవసరమని కేంద్ర మంత్రి అభిభాషణ

న్యూఢిల్లీ ఆగస్టు 28—ఉత్తరభారతంలో దక్షిణదేశ భాషల ప్రచారానికి విపుల కృషి జరగడం అవసరమని అటి కృషికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల తోడ్పడగలదని మొన్న ఇక్కడి కేంద్ర విద్యాశాఖ స్టేట్ మంత్రి ఆచార్య షేరీసింగ్ అభిభాషించారు.

పి ఎస్. ఆర్. అడిటోరియంలో దక్షిణ భారత హిందీ ప్రచారసభ-ఢిల్లీ శాఖ యాజమాన్యాన ఢిల్లీ కేంద్రంలో హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు యోగ్యతాపత్రాల వితరణోత్సవం ప్రొఫెసర్ షేర్‌సింగ్ అధ్యక్షతన జరిగింది. ఢిల్లీ శాఖ కార్యదర్శి శ్రీ వేమూరి ఆంజనేయశర్మ స్వాగతం పలుకుతూ సంస్థ శాఖ కృషిని వివరించారు.

మంత్రి శ్రీ షేర్‌సింగ్ తమ అధ్యక్షోపన్యాసంలో దక్షిణభారత హిందీ ప్రచార సభ చేస్తున్న కృషిని ప్రశంసించారు. దక్షిణ దేశంలో వేలకొలదిగా హిందీని నేర్చుకొంటున్నారని, హిందీలో మంచి యోగ్యతను సంపాదిస్తున్నారని ఆయన ప్రశంసించారు.

కేంద్ర ఉపమంత్రి డాక్టరు పరోఖీ మహిషి విద్యార్థుల నభినందిస్తూ ఉత్తర దేశంలో దక్షిణ దేశ భాషల వ్యాప్తికి జరగవలసిన కృషిని వివరించారు. హిందీ మాటాడగలిగినంత మాత్రాన విరక్తులైన హిందీ ప్రాంతాలలోని వారంతా హిందీ తెలిసిన వారంటే తాము అంగీకరించబడన్నారు. నేడు శ్రీ షేరీసింగ్ అహిందీ విద్యార్థులకు హిందీ యోగ్యతా పత్రాలు ఇస్తున్నటే దక్షిణ దేశ భాషల యోగ్యతా పత్రాలు ఇచ్చే రోజులై ఎదురుచూస్తున్నామని ఆమె అభిభాషించారు.

శ్రీ షేరీసింగ్ మూడు వందలమంది విద్యార్థులకు యోగ్యతా పత్రాలను అందచేశారు.

కుమారి అరుణారావు భరతనాట్య ప్రదర్శనంతో ఉత్సవం ముగిసింది. డాక్టరు పాండురంగారావు వందన సమర్పణం చేశారు.

దామరమడుగు వ్యవసాయ కూలీలకు న్యాయమైన వేతనాలు

శ్రీ టి. నాగిరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 28 — నెల్లూరు జిల్లా దామరమడుగు గ్రామంలో వ్యవసాయ కూలీలకు న్యాయమైన వేతనాలు చెల్లించేటట్టు భూస్వాములపై ఒత్తిడి తేవాలని, కానసపక్షులు మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ టి. నాగిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ శ్రీ నాగిరెడ్డి ప్రభుత్వం చూపుతున్న 'భూస్వామ్య అనుకూల వైఖరివల్ల ఆ గ్రామంలో "తీవ్రమైన ఎరిస్థితి" ఉత్పన్నమైనదని, డిప్యూటి కలెక్టర్, తహసిల్దారులు నిర్ణయించిన మెరుకు వేతనాలు కోరుతున్న వ్యవసాయ కూలీలపై పోలీసులు లాఠీచార్జి కాల్పులు జరిపారు అని అన్నారు.

పోలీసు లాఠీచార్జిలో పదిమంది గాయపడ్డారని, 170 మందికి పైగా అరెస్టు అయ్యారని శ్రీ నాగిరెడ్డి చెప్పారు.

వచ్చే పంట తర్వాత గుత్తాధిపత్య పద్ధతిపై ధాన్యాన్ని సేకరించడానికి కేరళలో యైనైటెడ్ ఫ్రంట్ అంగీకరించినట్టు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రకటించారు.

పాత హైదరాబాద్ అభివృద్ధి విస్మరణ

మేయర్ ఒప్పుకోలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 28 — పాత నగరానికి చెందిన ఎరిగిన మేయర్‌గా ఎన్నికైతే తమ ప్రాంతం బాగుపడుతుందని భావించే పాత నగరం వాసుల నమ్మకం సడలాదని ఋజువయింది.

నంవత్సరం నుంచి నగరం మేయర్‌గా వుండి నిన్నటితో పదవి విరమణ చేసిన శ్రీ అక్బర్ అలీఖాన్ ఈ వాస్తవాన్ని అంగీకరించారు. శ్రీ నన్నీ పాత నగరం ప్రాంతానికి చెందిన వారుడు ఈ విషయంలో తాను ఏ విధంగాను దృష్టిని కేంద్రీకరించలేకపోయానని ఆయన నిష్కపటంగా అన్నారు.

కార్పొరేషన్ భవనంలో పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాటాడుతూ శ్రీ నన్నీ తన పదవీ కాలంలో సాధించిన అభివృద్ధిని సమీక్షించారు.

రోడ్ల నిర్మాణంపై ఖర్చుపెట్టినమొత్తంలో ఎక్కువ భాగం ఇన్నుబాదకారులు ధనవంతులు నివసించే ప్రాంతాలలోనే ఖర్చు చేసినట్ట అయిన నివేదికద్వారా వెల్లడైంది.

పాతనగరం ప్రజల ఊహలను నెరవేర్చడానికి ఆ ప్రాంతం అభివృద్ధికి ఏమి చేశారని ప్రశ్నించగా శ్రీ నన్నీ చేయవలసింది ఎక్కువగానే వున్నప్పటికీ ఏమీ చేయలేదని చెప్పారు.

ఆస్తి పన్ను వసూలు గత సంవత్సరపు మీద 23 లక్షల రూపాయలు ఎక్కువగా వున్నట్టు చెప్పారు. అయితే వసూలు కావలసిన దానిలో వసూలు అయిన మొత్తం 85 శాతం మాత్రమే.

బృహత్పథకం అవసరాలకు ఏర్పాటుచేయబడిన టౌన్ ప్లానింగ్ శాఖ సర్వే నిర్వహిస్తున్నదని, ఈ సర్వే 1982 మార్చి నెలవరకు పూర్తి కాగలదని శ్రీ నన్నీ తెలియజేశారు.

నగరంలోని కొత్త ప్రాంతాలలో మురుగునీటి పారుదల పథకాల నిమిత్తం కేంద్ర సహాయంకింద 14 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్టు, ఇది ప్రాథమిక దర్యాప్తుమాత్రమే కనుక, ప్రణాళికా కాలంలో 200 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సమగ్ర పథకాన్ని రూపొందిస్తున్నట్టు ఆయన చెప్పారు.

హైదరాబాద్‌లో ప్రస్తుతమున్న డ్రైనేజి విధానం 1932లో రూపొందించినట్టిది. ప్రస్తుతపు జనాభాలో సగానికంటే తక్కువ మంది అవసరాలు దృష్టిలో వుంచుకొని దీనిని రూపొందించడం జరిగింది.

క్రీడాభిరామం

400 మీటర్ల ఫ్రీస్టైల్ ఈత:

గ్రెగ్ ఛార్లటన్ చేతి కొత్త ప్రపంచ రికార్డు స్థాపన

టోక్యో, ఆగస్టు 28 — టోక్యో యూనివర్సిటీలో నేడు జరిగిన 400 మీటర్ల ఫ్రీస్టైల్ ఈత పోటీలో గ్రెగ్ ఛార్లటన్ కొత్త ప్రపంచ రికార్డును స్థాపించి స్వర్ణపతకాన్ని గెల్చుకున్నారు.

ఈయన 400 మీటర్లు దూరాన్ని 4.08.26 కాలంలో ఈదారు.

హైదరాబాద్ లీగ్ క్రికెట్

మేయర్స్ XIపై రెండు పరుగులతో ఎం. సి. సి. జట్టు విజయం

హైదరాబాద్, ఆగస్టు 28 — ఉస్మానియా గ్రౌండ్‌లో నిన్న ఎం. సి. సి. జట్టు, మేయర్స్ XI జట్టుల మధ్య జరిగిన "ఎ" డివిజన్ క్రికెట్ లీగ్‌లో ఎం. సి సి జట్టు రెండు పరుగులతో విజయాన్ని పొందింది.

విన టి ఆటలో బౌల్డు అవికత్తగా వహించారు. డెస్మోర్ ఎం ఎం జయసింహ (ఎం. సి సి.) సెంచరీ కొట్టారు.

జయసింహ 101 పరుగులను సాధించి నప్పటికీ ఎం. సి సి. జట్టుకు, మేయర్స్ XI జట్టుపై రెండు పరుగులతో మాత్రమే విజయం దక్కింది.

ఎం సి. సి. జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 146 పరుగులను సాధించింది. మీడియం పేసర్ విరంజన్ 69 పరుగులను సాధించడానికి అయిదు వికెట్లను నష్టం చేశాడు అందువల్ల XI జట్టుకు రెండు పరుగులు మాత్రమే తగ్గాయి.

స్కోరు వివరాలు

ఎమ్ సి. సి. జట్టు : ఎనిమిది వికెట్లకు 146 పరుగులు (జయసింహ 101 నాటౌట్, ప్రకాశ్ రంగారి 20 విరంజన్ అయిదు వికెట్లకు 69. వి. కపూర్ మూడు వికెట్లకు 57)

ఓడిపోయిన మేయర్స్ XI జట్టు : 144 పరుగులు (వియాజద్దీన్ 33 నరేంద్రరావు 24 చోప్రా 26. ప్రభాకర్ 26 ఎం. బాలకృష్ణన్ మూడు వికెట్లకు 33, కొయ్ మన స్వామి మూడు వికెట్లకు 41.)

పోర్టు జింఖానాపై పోలర్ స్టార్ గెలుపు

విశాఖపట్నం, ఆగస్టు 28 — పోలీసు గ్రౌండ్స్‌లో మొన్న జరిగిన వామ్సి సత్యనారాయణ మెమోరియల్ ఫుట్‌బాల్ లీగ్ పోటీలో పోలర్ స్టార్ జట్టు 3-0 స్కోరుతో పోర్టు జింఖానాను ఓడించింది.

జేస్పరాయ్ రెండు గోలులను చేయగా, చిన్నారావు ఒక గోలు చేశాడు

ముఖ్యమంత్రి బొంబాయి పయనం

హైదరాబాద్, ఆగస్టు 28— ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రం ఇక్కడి నుంచి బొంబాయి వెళ్ళారు.

ఆయన బొంబాయిలో వుండే రెండు రోజులలోను రిజర్వు బ్యాంకు అధికారులతోను పారిశ్రామిక వేత్తలతోను చర్చలు జరుపుతారు.

ఆయన తిరిగి బుధవారంనాడు హైదరాబాద్ వస్తారు. రాష్ట్ర పర్యటనలు. అర్థిక శాఖల అధికారులు కూడా ఆయనతో కలసి బొంబాయి వెళ్ళారు.

ఒరిస్సా రాష్ట్ర ప్రాథమిక విద్యాసంఘం జనరల్ సైన్సును పోషకపై సైన్సు ప్రాథమిక దశలో పాఠ్యాంశంగా ప్రవేశపెట్టే విషయమై భిన్నాభిప్రాయాలు వ్యక్తపరచినట్టు భువనేశ్వర్ వార్త.

వ్యవసాయ సహాయక సంస్థ

100 కోట్లతో ఏర్పాటుకు బ్యాంకుల సంసిద్ధత

బొంబాయి, ఆగస్టు 28— వంద కోట్ల రూపాయల పెట్టుబడితో వ్యవసాయాభివృద్ధి అర్థికసహాయ సంస్థను ఏర్పాటు చేయడానికి అనుమతించాలని భారతీయబ్యాంకులు ప్రభుత్వానికి సూచించాయి

లఘుపరిశ్రమలకు కూడా తగిన అర్థిక సహాయం చేయడానికి ఇదే పాతిపదికపై మరొక సహాయ సంస్థను కమర్షియల్ బ్యాంకులు ఏర్పాటు చేయగలమని కూడా కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశాయి.

ఈ సమయం నేడు బ్యాంకర్ ప్రతినిధి వర్గం ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయికి తెలియజేసింది.

గ్రామీణ ప్రాంతాలలో అధికంగా బ్రాంచీలను పెట్టాలని, గ్రామీణ ప్రాంతాలకు పరపతి సదుపాయాలను విస్తరించవలసి వుంటుందని శ్రీ దేశాయి అన్నారు.

ఏ రంగాలకు అధికంగా పరపతి సదుపాయాలను విస్తరించవలసి వుంటుందో ఆ రంగాలకు తాము పరపతి సదుపాయాలను కలుగజేయ గలమని ఆ ప్రతినిధివర్గం తెలియజేసింది.

20 కోట్ల ఏళ్ళనాటి సరీసృప జీవి

అవశేషాలు పశ్చిమ జర్మనీలో బయల్పడిన వైనం

ఫ్రాంక్‌ఫర్ట్ జర్మనీ, ఆగస్టు 28— సుమారు 20 కోట్ల సంవత్సరాల క్రితం కాలానికి చెందినదిగా పరిగణించబడుతున్న ఒక సరీసృప జీవి అవశేషాలు నిన్న ఇక్కడికి సమీపంలోవున్న క్వాత్రీలో కనుగొన్నారు.

ఈ జంతువు మొత్తం పొడవు రెండు మీటర్లు వుండగలదని అంచనా వేశారు.

అందువల్ల ఈ జంతువులో తవ్వినభాగం కోసం హెచ్చెస్ మ్యూజియంకు చెందిన భూగర్భ తత్వవేత్తలు పరిశోధిస్తున్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ జనేరియా ఆగస్టు 27వ తేదీన మాట్లాడుతూ, ముస్లింలలో కుటుంబనియంత్రణ ఆశించిన దాంకంటె ఎక్కువఅవతరణ జరుగుతున్నదని తెలియజేసినట్టు బొంబాయి వార్త.

మీరు ఉతికే బట్టలన్నియు మెరిసే తెల్లగాను, పరిశుభ్రంగాను వుంటాయి! సర్ఫ్‌యొక్క ఉతికే అధిక శక్తివల్లనే! మద్దల కొలదీ నురగ! మీ చీరలు, పోటీలు, షర్టులు, పిల్లల బట్టలు, ...ప్రతీదీ అమిత తెల్లగాను, అతి శుభ్రంగాను వుంటుంది. సర్ఫ్‌తో ఇంట్లో ఉతుక్కోండి!

సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకును

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి



నన్ను అందరూ దూరము చేశారు!

కాని, తప్పు నాదేనేమో!
నేను ఓపికలేక నీరసంగా,
నిర్లక్ష్యముగా వుండేదాన్ని అయితే,
దానికి ఉపాయము వూరాలి.

హార్లిక్స్ అలాగే చేసింది. ఇప్పుడు నేనెంతో సంతోషంగా, ఉత్సాహంగా వున్నాను! క్రొత్త స్నేహితులు చెయ్యడం యిప్పుడెంతో సులువు హార్లిక్స్ సహాయంతో నాకొక క్రొత్త జీవితం ప్రారంభమయింది!

ఇప్పుడు నేను ఉత్సాహముతో కూడిన నూతన వ్యక్తిని...దానికి కారణం

హార్లిక్స్

సరైన పోషణ లేకపోవడం వల్లనే చాలామంది వ్యక్తులు శక్తి ఉత్సాహాలను కోల్పోతారు. అలాంటప్పుడు హార్లిక్స్‌వాడడంవల్ల ఒక క్రొత్త జీవితం ప్రారంభమవుతుంది. హార్లిక్స్‌లోని సారవంతమైన పరిపోషకత్వము క్రొత్త బలాన్ని మరియు శక్తిని కలిగించి అలసటతో కూడిన నీరసాన్ని పోగొడుతుంది. సహజ పోషక పదార్థములను ఒక ప్రత్యేక పద్ధతిలో సులువుగా జీర్ణమయ్యేలా చేసినదే హార్లిక్స్. మామూలు ఆహారంలో తగిన పోషకత్వం లేకపోవడంవల్ల అదనపు శక్తికోసం డాక్టర్లు హార్లిక్స్‌ను సిఫార్సుచేస్తారు. మీరు హార్లిక్స్‌ను వాడడంవల్ల ఎంతో ఉత్సాహంగా సంతోషంగా వుంటారు!

గోధుమపిండి మరియు మాల్టెడ్ బార్లీల పోషకవంతమైన సారములు మరియు పూర్తి మీగడ పాలతో చేయబడినది

హార్లిక్స్

అదనపు శక్తిని కలిగించును!



HL. 5044

Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-2
Editor : Marla Venkateswara Rao